1st Year Happy Work Anniversary.

షణ్ముఖ
SHANMUKHAVELUGU
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
RNI : APTEL / 2023 / 89152

Good for Health
Best for Readers
THE POWER OF RK PEN

సంపుటి : 2 సంచిక : 212 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ శనివారం 28 జూన్ 2025 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు

VOLUME : 02 ISSUE : 212 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Saturday 28 June 2025 PAGES : 8 PRICE : 3/-

## చైనాతో సరిహద్దు ఉద్రిక్తతలు.. పరిష్కారానికి భారత్ 4-పాయింట్ ఫార్ములా



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,జూన్ 27)

భారత రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ చైనాలో పర్యటిస్తున్నారు. ఇందులో భాగంగా ఆ దేశ రక్షణ మంత్రి అడ్మిరల్ డాంగ్‌జున్‌తో ఆయన భేటీ అయ్యారు. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు మెరుగుపడటం, కొత్త సంక్లిష్టతలు రాకుండా ఉండేందుకు చేపట్టాల్సిన చర్యలపై వీరిద్దరూ చర్చలు జరిపారు. ఈసందర్భంగా సరిహద్దు ఉద్రిక్తతల పరిష్కారానికి నాలుగు అంశాల ఫార్ములాను రాజ్‌నాథ్ సింగ్ ప్రతిపాదించినట్లు తెలుస్తోంది.

2024లో కుదిరిన బలగాల ఉపసంహరణకు కట్టుబడి ఉండటం, ఉద్రిక్తతలను తగ్గించేందుకు నిరంతర ప్రయత్నాలు, సరిహద్దుల గుర్తింపు-నిర్ధరణ లక్ష్యాలను సాధించేందుకు చర్యలు, విభేదాలను తొలగించి ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేసే దిశగా ప్రత్యేక ప్రతినిధుల వ్యవస్థను కొనసాగించడం వంటి నాలుగు అంశాలతో రాజ్‌నాథ్ ఈ ప్రణాళికను సూచించినట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. ఈ సందర్భంగా పాక్ ప్రేరేపిత సీమాంతర ఉగ్రవాదం అంశాన్ని కూడా రాజ్‌నాథ్ లేవనెత్తారు. ఉగ్రవాదాన్ని అడ్డుకునేందుకు తాము ఆపరేషన్ సిందూర్‌ను చేపట్టినట్లు చైనా మంత్రి వద్ద ఆయన పునరుద్ఘాటించారు. ఈ భేటీకి సంబంధించిన ఫొటోలను రాజ్‌నాథ్ 'ఎక్స్'లో పంచుకున్నారు. ఈ సమావేశం ఫలప్రదమైనట్లు వెల్లడించారు. ఆరేళ్ల తర్వాత కైలాస మానససరోవర యాత్రను చైనా పునఃప్రారంభిచడంపై ఆయన ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బిహార్ ప్రత్యేక మదుబనీ పెయింటింగ్‌ను చైనా మంత్రికి రాజ్‌నాథ్ కానుకగా అందించారు. షాంఘై సహకార సంస్థ' (ఎస్‌సీఓ) సభ్యదేశాల -మిగతా 2లో

## ప్రపంచ పోలీసు క్రీడలకు ఆతిథ్య దేశంగా భారత్ ఎంపిక: అమిత్ షా

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,జూన్ 27)



ప్రతిష్ఠాత్మకమైన 2029 ప్రపంచ పోలీసు, అగ్నిమాపక క్రీడలకు ఆతిథ్య దేశంగా భారత్ ఎంపికైనట్టు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా తెలిపారు. గుజరాత్‌లోని అహ్మదాబాద్ వేదికగా ఈ క్రీడలు నిర్వహించనున్నట్టు చెప్పారు. ఈ అవకాశం దక్కడం ప్రతి భారతీయుడికి గర్వకారణమని పేర్కొన్నారు. "పోలీసు క్రీడల నిర్వహణకు భారత్ ప్రతిష్ఠాత్మక బిడ్‌ను గెలుచుకొంది. కేంద్ర ప్రభుత్వం నిర్మించిన విస్తారమైన క్రీడా మౌలిక సదుపాయాలకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు లభించింది. 1985 నుంచి -మిగతా 2లో

## మిషన్ వాత్సల్య..పీఎం బాల సంరక్షణ యోజన కింద రూ.10 లక్షల ఆర్థిక సాయం

(షణ్ముఖ వెలుగు, అమరావతి, జూన్ 27)

కొవిడ్ సమయంలో తల్లిదండ్రుల్ని కోల్పోయిన తూర్పుగోదావరి జిల్లా వాసికి కేంద్రం ఆర్థిక సాయం చేసింది. కొవ్వూరు మండలం దొమ్మేరుకు చెందిన సుమామణికి రూ.10 లక్షల చెక్కును ఏపీ భాజపా అధ్యక్షురాలు పురందేశ్వరి అందజేశారు. మిషన్ వాత్సల్య-పీఎం బాల సంరక్షణ యోజన-పీఎం కేర్ కింద ఈ చెక్కును అందజేసిట్లు ఆమె తెలిపారు. ఈ విధంగా కేంద్రం ఆర్థిక సాయం చేయడం దేశంలోనే తొలిసారి. మరో రూ.10 లక్షల వడ్డీ డబ్బులు సుమామణి కుమార్తెకు అందేలా చర్యలు తీసుకున్నట్లు పురందేశ్వరి వివరించారు. సుకన్య సమృద్ధి యోజన పథకం ద్వారా మిగతా డబ్బులు అందించినట్లు అధికారులు వెల్లడించారు.



# గేమ్ చేంజర్ కాబట్టే పర్యాటక ప్రాజెక్టులకు పారిశ్రామిక హోదా




- ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచ స్థాయి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామన్న సీఎం చంద్రబాబు
- వెల్‌నెస్, హ్యాపీనెస్ డెస్టినేషన్‌గా ఏపీని అభివృద్ధి చేస్తామని స్పష్టీకరణ
- రాష్ట్ర పర్యాటక సలహాదారుగా యోగా గురు బాబా రామ్‌దేవ్‌కు బాధ్యతలు
- పెట్టుబడిదారులకు గంటల్లోనే అనుమతులు, పరిశ్రమలకు ప్రోత్సాహకాల వెల్లువ
- నాలుగేళ్లలో హోటల్ గదుల సంఖ్యను 15 వేలకు పెంచడమే లక్ష్యం

(షణ్ముఖ వెలుగు, అమరావతి, జూన్ 27)



ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచ పర్యాటక చిత్రపటంలో అగ్రస్థానంలో నిలబెడతామని, గ్లోబల్ టూరిజం డెస్టినేషన్‌గా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ధీమా వ్యక్తం చేశారు. పర్యాటక రంగం రాష్ట్ర భవిష్యత్తుకు గేమ్ ఛేంజర్ వంటిదని, అందుకే ఈ రంగానికి పారిశ్రామిక హోదా కల్పించామని ఆయన స్పష్టం చేశారు. విజయవాడలోని మురళీ ఫార్చ్యూన్ హోటల్‌లో శుక్రవారం జరిగిన గ్లోబల్ ఫర్ సస్టెయినబుల్ ట్రాన్స్‌ఫర్మేషన్ (జీఎఫ్‌ఎస్‌టీ) టూరిజం కాన్‌క్లేవ్‌లో ముఖ్యమంత్రి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. వెల్‌నెస్, హ్యాపీనెస్ ఫ్యూచర్ డెస్టినేషన్‌గా ఏపీని తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. -మిగతా 2లో

## విశాఖ ఉక్కుకర్మాగారంలో మూడో బ్లాస్ట్ ఫర్నేస్ పునఃప్రారంభం

(షణ్ముఖ వెలుగు, అమరావతి, జూన్ 27)

విశాఖపట్నం ఉక్కు కర్మాగారంలో మూడో బ్లాస్ట్ ఫర్నేస్‌ను పునఃప్రారంభించారు. ఉక్కు శాఖ జాయింట్ సెక్రటరీ, ఐఏఎస్ అధికారి దయా నిదాన్ పాండే, ఇంఛార్జి ఛైర్మన్ ఏకే సక్సెనా కలసి పునఃప్రారంభించారు. ఈ బ్లాస్ట్ ఫర్నేస్‌ను ప్రారంభించడం వల్ల ప్రస్తుతం ఉన్న రెండింటితో కలిపి రోజుకు 21,000 టన్నుల హాట్ మెటల్ (పిగ్ ఐరన్) ఉత్పత్తి జరుగుతుందని అధికారులు తెలిపారు. మార్చి నుంచి మే వరకు ఆపరేషనల్ ప్రాఫిట్ రావడంతో ఇప్పటినుంచి విశాఖ ఉక్కుకు నికర లాభాలు వస్తాయని ఉద్యోగులు ఆశాభావం వ్యక్తం చేశారు.



## 'సెక్యులర్', 'సోషలిస్ట్' పదాలపై రగడ.. ఆర్‌ఎస్‌ఎస్‌పై జైరాం రమేశ్ ఫైర్

(షణ్ముఖ వెలుగు, అమరావతి, జూన్ 27)

భారత రాజ్యాంగంలోని 'లౌకిక వాద' (సెక్యులర్), 'సామ్యవాద' (సోషలిస్ట్) పదాలపై రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్‌ఎస్‌ఎస్) ప్రధాన కార్యదర్శి దత్తాత్రేయ హోసబళె చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా పెద్ద దుమారాన్ని రేపాయి. ఈ వ్యాఖ్యలపై కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ తీవ్రస్థాయిలో స్పందించారు. ఆర్‌ఎస్‌ఎస్ మొదటి నుంచీ రాజ్యాంగాన్ని వ్యతిరేకిస్తోందని, దాని రూపకర్తలపై దాడి చేస్తోందని ఆయన ఘాటుగా విమర్శించారు. ఎక్స్ వేదికగా జైరాం రమేశ్ తన అభిప్రాయాలను పంచుకున్నారు. "ఆర్‌ఎస్‌ఎస్ భారత రాజ్యాంగాన్ని ఎన్నడూ అంగీకరించలేదు. 1949 నవంబర్ 30 నుంచే డాక్టర్ అంబేడ్కర్, నెహ్రూ వంటి రాజ్యాంగ నిర్మాతలను లక్ష్యంగా చేసుకుని దాడులు చేస్తోంది" అని ఆయన ఆరోపించారు. మనుస్మృతి స్ఫూర్తితో రాజ్యాంగం లేదన్నదే ఆర్‌ఎస్‌ఎస్ అసంతృప్తికి కారణమని ఆయన వ్యాఖ్యానించారు. ఆర్‌ఎస్‌ఎస్, బీజేపీలు పదేపదే కొత్త రాజ్యాంగం కావాలని పిలుపునిచ్చాయని, 2024 -మిగతా 2లో

## అనపర్తిలో వైకాపాకు భారీ షాక్.. తెదేపాలో చేరిన ఎంపీపీ, పలువురు నేతలు

(షణ్ముఖ వెలుగు, అమరావతి, జూన్ 27)

అనపర్తిలో వైకాపాకు భారీ షాక్ తగిలింది. అనపర్తి ఎంపీపీ, వైస్ ఎంపీపీ, నలుగురు ఎంపీటీసీలు తెదేపాలో చేరారు. విజయవాడ కుంచనపల్లిలోని తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు క్యాంపు కార్యాలయంలో వీరంతా తెదేపాలో చేరారు. అనపర్తి ఎంపీపీ సూర్యనారాయణ, వైస్ ఎంపీపీ పులగం బుల్లిరెడ్డి, అనపర్తి ఎంపీటీసీ -7 పద్మావతి, పెదపర్తి ఎంపీటీసీ తమలంపూడి మణి, రామవరం ఎంపీటీసీలు నల్లమిల్లి భాగ్యలక్ష్మి, గొలుగూరి గౌతమికి.. రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాసరావు పార్టీ కండువా కప్పి తెదేపాలోకి ఆహ్వానించారు.

## అవును.. ఖమేనీ కోసం తీవ్రంగా గాలించాం: ఇజ్రాయెల్

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,జూన్ 27)

ఇటీవల ఇరాన్‌తో ఘర్షణల సమయంలో ఆ దేశ అత్యున్నత నేత అయతొల్లా అలీ ఖమేనీని హత్య చేసేందుకు తీవ్రంగా గాలించామని ఇజ్రాయెల్ రక్షణ మంత్రి ఖట్జ్ ప్రకటించారు. కానీ, తమకు సరైన అవకాశం లభించకపోవడంతో అందులో విఫలమైనట్లు వెల్లడించారు. ఆయన స్థానిక మీడియా ఛానెల్స్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ వ్యాఖ్యలు చేశారు. ఖమేనీ అజ్ఞాతంలోకి వెళ్లిపోవడంతో.. తాము హత్య ప్రణాళికను రద్దు చేసుకొన్నామని వెల్లడించారు. "ఆయన మాకు అందుబాటులోకి వస్తే.. ఆయన్ను బయటకు తెచ్చేవాళ్లం. తీవ్రంగా గాలించాం" అని ఖట్జ్ తెలిపారు. టెహ్రాన్ నాయకత్వాన్ని ఇజ్రాయెల్ -మిగతా 2లో



## స్వేచ్ఛను ఎప్పుడూ తేలిగ్గా తీసుకోవద్దు: జైశంకర్

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,జూన్ 27)

ఒకే ఒక్క కుటుంబం వల్ల దేశంలో అత్యయిక పరిస్థితి ఏర్పడిందంటూ కేంద్ర మంత్రి జైశంకర్ కాంగ్రెస్‌ను పరోక్షంగా దుయ్యబట్టారు. కుర్చీ కోసం వారు ఏదైనా చేస్తారంటూ విమర్శలు గుప్పించారు. ఎమర్జెన్సీ ప్రకటించి 50 ఏళ్లు పూర్తయిన నేపథ్యంలో దిల్లీలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో ప్రసంగిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ హయాంలో విధించిన ఎమర్జెన్సీ వల్ల దేశవ్యాప్తంగా చాలామంది జైళ్లలో మగ్గాల్సిన పరిస్థితి ఏర్పడిందని గుర్తుచేశారు. దేశంలో కాంగ్రెస్ హయాంలో అవినీతి పెరిగిపోవడం, ద్రవ్యోల్బణం ఎక్కువవడం వల్ల ప్రభుత్వానికి ప్రజాదరణ బాగా పడిపోయిందని జైశంకర్ అన్నారు. స్వేచ్ఛను ఎప్పుడూ తేలిగ్గా తీసుకోవద్దనే పాఠాన్ని అత్యవసర పరిస్థితి నుంచి దేశం నేర్చుకుందని అన్నారు. అంతర్గత కారణాల వల్ల దేశ భద్రతకు ముప్పు వాటిల్లినట్లు పేర్కొంటూ నాటి రాష్ట్రపతి ఫక్రుద్దీన్ అలీఅహ్మద్ 50 ఏళ్ల క్రితం 1975 జూన్ 25న ఎమర్జెన్సీ ప్రకటించారని జైశంకర్ పేర్కొన్నారు. ఎమర్జెన్సీ సమయంలో కాంగ్రెస్ భారత రాజ్యాంగ విలువలను పక్కనపెట్టిందని.. ప్రజల ప్రాథమిక హక్కులు నిలిపివేసిందని ఆగ్రహం వ్యక్తంచేశారు. అప్పట్లో దేశ పౌరులు, పత్రికల ప్రాథమిక హక్కులు, స్వేచ్ఛ తీవ్ర అణచివేతకు గురయ్యాయని, సుమారు 1.5 లక్షల మంది జైలు పాలైనట్లు తెలిపారు. అందువల్లే జూన్ 25ను 'సంవిధాన్ హత్య దివస్'గా -మిగతా 2లో



మొదటి పేజీ తరువాయి

## ప్రపంచ పోలీసు క్రీడలకు ఆతిథ్య దేశంగా భారత్ ఎంపిక: అమిత్ షా

రెండేళ్లకు ఒకసారి ప్రపంచ పోలీసు, అగ్నిమాపక క్రీడలు జరుగుతున్నాయి. ఇప్పటివరకు 20 సార్లు ఈ పోటీలు జరిగాయి. అమెరికా 8, కెనడా 5, యూరప్ 4, బ్రిటన్ 2, చైనా ఒకసారి ఈ క్రీడలు నిర్వహించాయి. 2007 నుంచి 2023 వరకు భారత పోలీసు సిబ్బంది 1400 పతకాలు గెలుచుకున్నారు" అని అమిత్ షా వివరించారు.

## గేమ్ చేంజర్ కాబట్టే పర్యాటక ప్రాజెక్టులకు పారిశ్రామిక హోదా

**ఐటీని మించి ఉద్యోగాలు :** భవిష్యత్తు మొత్తం పర్యాటక రంగానిదే అని, అన్ని 'ఇజం'ల కన్నా టూరిజమే గొప్పదని తాను దశాబ్దాల క్రితమే చెప్పిన మాట ఇప్పుడు నిజమవుతోందని చంద్రబాబు అన్నారు. "వ్యవసాయం, ఐటీ, తయారీ రంగాల కన్నా ఎక్కువగా ఉద్యోగాలు కల్పించే సత్తా ఒక్క పర్యాటక రంగానికే ఉంది. ఈ రంగం 20 శాతం వృద్ధి సాధించగలదు. పెట్టుబడులను ఆకర్షించేలా, ప్రజలకు ఆరోగ్యం, సంపద, ఆనందాన్ని పంచేలా 'హెల్తీ, వెల్తీ, హ్యాపీ' నినాదంతో ముందుకు వెళు న్నాం," అని ముఖ్యమంత్రి వివరించారు. రాష్ట్రంలో కలియుగ దైవం వేంకటేశ్వర స్వామి ఆలయం, శ్రీశైలం సహా అనేక పుణ్యక్షేత్రాలు, వెయ్యి కిలోమీటర్ల సుదీర్ఘ తీరప్రాంతం, కోనసీమ అందాలు, హార్సిలీ హిల్స్ వంటివి ఏపీకి గొప్ప ఆకర్షణలని ఆయన పేర్కొన్నారు. అఖండ గోదావరి ప్రాజెక్టును కూడా చేపడుతున్నట్లు తెలిపారు.

**పెట్టుబడులకు రెడ్ కార్పెట్**

రాష్ట్రంలో పర్యాటక ప్రాజెక్టులకు అత్యంత వేగంగా అనుమతులు మంజూరు చేస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. "అనుమతుల కోసం ఒక్క గంట కూడా వృధా కానివ్వం. రియల్ టైంలో అనుమతులు ఇచ్చేందుకు 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' విధానాన్ని అమలు చేస్తున్నాం. మా ప్రభుత్వంలో అవినీతికి తావులేదు, కేవలం పారదర్శకత, జవాబుదారీతనం మాత్రమే ఉంటాయి," అని ఆయన స్పష్టం చేశారు. పర్యాటక ప్రాజెక్టులకు విద్యుత్ సబ్సిడీలతో పాటు అనేక ప్రోత్సాహకాలు అందిస్తామని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో 3 వేల హోటల్ గదులు ఉండగా, రాబోయే నాలుగేళ్లలో ఈ సంఖ్యను 15 వేలకు పెంచడమే లక్ష్యమని ఆయన వెల్లడించారు. ఎంఎస్ఎంఈ ప్రాజెక్టులకు మరిన్ని ప్రోత్సాహకాలు ఇస్తామన్నారు.

**టూరిజం సలహాదారుగా బాబా రామ్‌దేవ్**

ఈ సందర్భంగా, రాష్ట్రంలో వెల్‌నెస్ టూరిజాన్ని ప్రోత్సహించేందుకు పర్యాటక సలహాదారుగా వ్యవహరించాలని బాబా రామ్‌దేవ్ ను చంద్రబాబు కోరారు. "యోగా ద్వారా ప్రజల్ని మీరు ఎలా ప్రభావితం చేశారో, అదే విధంగా ఏపీ పర్యాటక రంగానికి బ్రాండింగ్ చేసి పెట్టుబడులు తీసుకురావాలి" అని చంద్రబాబు పేర్కొన్నారు. మదనపల్లిలో ఏర్పాటు చేయబోయే వెల్‌నెస్ సెంటర్‌ను ప్రపంచ స్థాయి ప్రమాణాలతో తీర్చిదిద్దాలని కోరారు.

**గత అనుభవంతో భవిష్యత్ ప్రణాళిక**

మూడు దశాబ్దాల క్రితం తాను ఐటీ రంగాన్ని ప్రోత్సహించినప్పుడు ఎవరూ నమ్మలేదని, కానీ ఇప్పుడు దాని ఫలాలను తెలుగువారే ప్రపంచవ్యాప్తంగా అందుకుంటున్నారని చంద్రబాబు గుర్తుచేశారు. "అప్పుడు ప్రతి కుటుంబంలో ఒక ఐటీ నిపుణుడు ఉండాలని అన్నాను. ఇప్పుడు 'వన్ ఫ్యామిలీ, వన్ ఎంటర్‌ప్రెన్యూర్' అనే నినాదాన్ని ఇస్తున్నాను. ఈ లక్ష్యం కూడా త్వరలోనే నెరవేరుతుంది. ఏపీలో మీ పెట్టుబడి సురక్షితం. ఇదే సరైన సమయం, ఇప్పుడు కాకపోతే అవకాశం కోల్పోతారు" అంటూ పెట్టుబడిదారులకు పిలుపునిచ్చారు. త్వరలో అమరావతిలో క్వాంటం వ్యాలీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీని విస్తృతంగా అమలు చేస్తామన్నారు. ఆగస్టు 15 నాటికి ప్రభుత్వ పౌరసేవలన్నీ వాట్సాప్ ద్వారానే అందిస్తామని, ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం ఉండదని ఆయన హామీ ఇచ్చారు.

## 'సెక్యులర్', 'సోషలిస్ట్' పదాలపై రగడ.. ఆర్ఎస్ఎస్‌పై జైరాం రమేశ్ ఫైర్

లోక్‌సభ ఎన్నికల్లోనూ ప్రధాని మోదీ ప్రచారంలో ఇదే నినాదాన్ని వినిపించారని, అయితే దేశ ప్రజలు ఆ పిలుపును గట్టిగా తిరస్కరించారని రమేశ్ గుర్తుచేశారు.

అయినప్పటికీ రాజ్యాంగ మౌలిక స్వరూపాన్ని మార్చాలనే డిమాండ్లు ఆర్ఎస్ఎస్ వర్గాల నుంచి ఇంకా వస్తూనే ఉన్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గతేడాది నవంబర్‌లో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును జైరాం రమేశ్ ప్రస్తావించారు. రాజ్యాంగ పీఠికలో 'లౌకిక', 'సోషలిస్ట్' పదాలను చేర్చిన 42వ సవరణను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లను సుప్రీంకోర్టు కొట్టివేసిందని గుర్తుచేశారు. "ఆర్ఎస్ఎస్ అగ్ర నాయకుడు ఇప్పుడు లేవనెత్తుతున్న అంశంపై భారత ప్రధాన న్యాయమూర్తే 2024 నవంబర్ 25న ఒక తీర్పు ఇచ్చారు. దయచేసి ఆ తీర్పును చదవమని ఆయనను కోరుతున్నాం" అని జైరాం రమేశ్ స్పష్టం చేశారు.

పార్లమెంటుకు రాజ్యాంగాన్ని, దాని పీఠికను సవరించే అధికారం ఉందని సుప్రీంకోర్టు తన తీర్పులో స్పష్టం చేసిందని జైరాం రమేశ్ తెలిపారు. కేశవానంద భారతి, ఎస్ఆర్ బొమ్మై వంటి చారిత్రక కేసుల్లో లౌకికవాదం అనేది రాజ్యాంగం యొక్క మౌలిక లక్షణమని న్యాయస్థానం పలుమార్లు పునరుద్ఘాటించిందని ఆయన పేర్కొన్నారు.

**హోసబళె ఏమన్నారంటే...?**

నాటి ఎమర్జెన్సీకి 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా జరిగిన ఒక కార్యక్రమంలో దత్తాత్రేయ హోసబళె మాట్లాడారు. రాజ్యాంగంలో 'సోషలిస్ట్', 'సెక్యులర్' అనే పదాలను బలవంతంగా చేర్చారని, వాటిపై ఇప్పుడు పునఃసమీక్ష జరగాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ఎమర్జెన్సీ విధించి ప్రజాస్వామ్యాన్ని అణచివేసిన వారు ఇంతవరకు క్షమాపణ చెప్పలేదని కూడా ఆయన విమర్శించారు. హోసబళె వ్యాఖ్యలతో రాజ్యాంగ మౌలిక సూత్రాలపై ఆర్ఎస్ఎస్, కాంగ్రెస్ మధ్య మరోసారి సైద్ధాంతిక పోరు మొదలైంది.

## స్వేచ్ఛను ఎప్పుడూ తేలిగ్గా తీసుకోవద్దు: జైశంకర్

జరుపుకున్నామన్నారు. కొంతమంది వ్యక్తులు రాజ్యాంగాన్ని పట్టుకొని ప్రజల్లో తిరుగుతారే కానీ.. వారి ఉద్దేశాలు మాత్రం రాజ్యాంగ విలువలకు వ్యతిరేకంగా ఉంటాయని విమర్శించారు. తాము చేసిన తప్పుల గురించి కాంగ్రెస్ నేతలు ఎప్పుడూ విచారం వ్యక్తంచేయరని.. వారి నిర్ణయాలు తప్పని ఒప్పుకోరని దుయ్యబట్టారు.

మాజీ ప్రధాని ఇందిరాగాంధీ హయాంలో కాంగ్రెస్ ప్రభుత్వం విధించిన అత్యవసర పరిస్థితికి 50 ఏళు పూర్తవడంతో నాటి పరిస్థితులకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా పలు కార్యక్రమాలను నిర్వహించింది. రాజ్యాంగ విలువలు, ప్రజాస్వామ్య హక్కులు, ఎమర్జెన్సీ నుంచి నేర్చుకోవాల్సిన పాఠాలపై అవగాహన పెంచేందుకు ఈ కార్యక్రమాలను దేశవ్యాప్తంగా నిర్వహించినట్లు కేంద్ర సాంస్కృతిక వ్యవహారాల శాఖ వెల్లడించింది. ఇందులోభాగంగా అత్యవసర పరిస్థితికి సంబంధించిన అన్ని చట్టపరమైన రికార్డులను సేకరించి.. భావితరాల కోసం వాటిని భద్రపరచాలని ప్రధాని మోదీ అధికారులను ఆదేశించారు.

## అవును.. ఖమేనీ కోసం తీవ్రంగా గాలించాం: ఇజ్రాయెల్

లక్ష్యంగా చేసుకొన్నట్లు తొలిసారి అధికారిక ధ్రువీకరణ లభించింది. ఐడీఎఫ్ దళాలు, ఇంటెలిజెన్స్ సంస్థలు గతంలో ఇరాన్ అణుసంస్థలను లక్ష్యంగా చేసుకొన్నాయి. కానీ, ఇప్పుడు తొలిసారి ఉన్నతస్థాయి నాయకుడిని హత్య చేసేందుకు యత్నించినట్లు తేలింది. హెజ్‌బొల్లా అధినేత నస్రుల్లా వలే సుదీర్ఘకాలం బంకర్లోనే ఉండాలని తాము ఖమేనీకి సూచిస్తున్నామని చెప్పారు. జూన్ 17వ తేదీన అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కూడా సోషల్ మీడియా ట్రూత్‌లో ఓ పోస్టు పెట్టారు. "ఇరాన్ సుప్రీంలీడర్ ఎక్కడ ఉన్నారో మాకు తెలుసు. ఆయన సులువైన టార్గెట్. కానీ, సురక్షితంగా ఉన్నారు. కనీసం ఇప్పటికైతే మాత్రం.. మేము ఆయన్ను చంపబోవడం లేదు" అని పేర్కొన్నారు. పాలకులను మార్చడం ఇప్పుడు తమ అజెండా కాదని వెల్లడించారు.

ఇజ్రాయెల్‌తో సంఘర్షణ మొదలైన తర్వాత అజ్ఞాతంలోకి వెళ్లిపోయిన ఇరాన్ సుప్రీంలీడర్ ఖమేనీ నిన్న తొలిసారి స్పందించారు. ఖతార్‌లోని అమెరికా స్థావరంపై దాడి చేసి అగ్రరాజ్యాన్నీ చాచి చెంపదెబ్బ కొట్టామని అన్నారు. ఇరాన్ ప్రజలనుద్దేశించి ఖమేనీ చేసిన ప్రసంగాన్ని ఆ దేశ ప్రభుత్వ టెలివిజన్ గురువారం ప్రసారం చేసింది. వీడియోలో 86 ఏళ్ల ఖమేనీ అలసటగా కనిపించారు. 10 నిమిషాలకు పైగా సాగిన ఈ వీడియోలో అమెరికా, ఇజ్రాయెల్‌పై ఇరాన్ సుప్రీంనేత తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మళ్లీ తమపై దాడి చేసే ప్రయత్నం చేస్తే అమెరికా భారీ మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు.

## చైనాతో సరిహద్దు ఉద్రిక్తతలు.. పరిష్కారానికి భారత్ 4-పాయింట్ ఫార్ములా

రక్షణ మంత్రుల సదస్సులో పాల్గొనేందుకు రాజ్‌నాథ్ చైనా వెళ్లారు. బుధవారం ఈ సదస్సులో పాల్గొన్న ఆయన.. జాయింట్ డాక్యుమెంట్‌లో పాక్ ప్రేరేపిత సీమాంతర ఉగ్రవాదం, పహల్గాం ముష్కర దాడులను మచ్చుకైనా ప్రస్తావించకపోవడాన్ని తీవ్రంగా ఆక్షేపించారు. ఉమ్మడి ప్రకటనపై సంతకం చేసేందుకు నిరాకరించారు. దీంతో ఉమ్మడి ప్రకటన లేకుండానే గురువారం చర్చలు ముగిశాయి.

## చిమట, కాకర్ల గ్రామాల్లో నట్టల నివారణ మందులు పంపిణీ



(షణ్ముఖ వెలుగు, మద్రిపూడి, జూన్ 27)

మండలంలోని చిమట కాకర్ల గ్రామాల్లో మేకల, గొర్రెల పెంపకదారులకు నట్టల నివారణ మందులు పశుసంవర్ధక శాఖ డాక్టర్ పేరయ్య పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాల సీజనలో మేకలకు గొర్రెలకు వ్యాధులు రాకుండా నివారణ చర్యలు చేపట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ సర్వేలో యూజర్స్ పాజిటివ్‌గా స్పందించేలా చేయాలి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 27)

జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా అధ్యక్షతన శుక్రవారం ప్రకాశం భవనంలో జిల్లా పరిశ్రమలు, ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జిల్లాలో పరిశ్రమలకు చెందిన వివిధ రకాల రాయితీలకు 63 క్లెయిములకు గాను 93.32 లక్షల రూపాయలు మంజూరు చేశారు. సులభతర వాణిజ్య విధానంలో దేశంలో మన రాష్ట్రం ప్రథమ స్థానం పొందడానికి 2024-25లో సింగిల్ డెస్క్ పోర్టల్ ద్వారా 16 శాఖలకు అనుమతులకు దరఖాస్తు చేసిన 2360 యూజర్‌లను తమ శాఖలకు చెందిన నోడల్ ఆఫీసర్స్‌ను సంప్రదించి ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ సర్వేలో యూజర్స్ పాజిటివ్‌గా స్పందించేలా చేయాలని కలెక్టర్ ఆదేశించారు. దరఖాస్తులను నిర్దిష్ట గడువు సమయం వరకు వేచి ఉండకుండా త్వరితగతిన మంజూరు చేయవలసిందిగా కలెక్టర్ అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. జిల్లా పరిశ్రమల కేంద్రం, ఒంగోలు వారు ఆర్ఎంపీ స్కీం ద్వారా జిల్లాలో నాలుగు నియోజక వర్గాల లో నిర్వహించిన ఉద్యం వర్క్‌షాప్, పీఎంఈజీపీ పథకంను కలెక్టర్ సమీక్షించారు. జిల్లా పరిశ్రమ సంస్థ మేనేజర్ శ్రీనివాస రావు, ఇతర అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## కలెక్టర్ తమీమ్ అన్సారియాకు అభినందనలు తెలిపిన ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ ప్రకాశం జిల్లా శాఖ, ఏపీ జేఏసీ అమరావతి ఉమెన్ వింగ్ నాయకులు, కలెక్టరేట్ సిబ్బంది





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 27)

ప్రకాశం జిల్లా కలెక్టర్‌గా ఏడాది కాలం పూర్తి చేసుకున్న తమీమ్ అన్సారియా ను ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ ప్రకాశం జిల్లా శాఖ, ఏపీ జేఏసీ అమరావతి ఉమెన్ వింగ్ నాయకులు, కలెక్టరేట్ సిబ్బంది సత్కరించారు. రెవెన్యూ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పిన్నిక మధుసూదన రావు , జిల్లా కోశాధికారి ఊతకోలు శ్రీనివాసరావు కలెక్టరేట్ అధ్యక్షుడు సాయి శ్రీనివాస్, ప్రశాంత్, ఏపీ జెఏసి ఉమెన్ వింగ్ చైర్మన్ జయలక్ష్మి కలెక్టరేట్ సూపర్డెంట్ నాగలక్ష్మి , కలెక్టరేట్ సిబ్బంది కలిసి అభినందనలు తెలిపారు.

## ఆనారోగ్యంతో బాధపడే వారికి ఆపన్న హస్తం ముఖ్యమంత్రి సహాయనిధి

### గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి



(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, జూన్ 27)

గిద్దలూరు నియోజకవర్గంలోని 34 మందికి రూ,34,88,968ల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి పంపిణి చేశారు. నియోజకవర్గంలో ఆనారోగ్యంతో బాధపడుతున్న 34 మందికి 6వ విడతగా మంజూరైన రూ.34,88,968లు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందచేశారు.

అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆనారోగ్యంతో బాధపడే వారికి ముఖ్యమంత్రి సహాయనిధి అనేది ఒక ఆపన్న హస్తం అని, పేదలకు నాణ్యమైన వైద్యం అందించటమే ఎన్డీయే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, ప్రస్తుతం పట్టణాల్లోని కార్పొరేట్ హాస్పిటల్స్‌లో పేదవారు నాణ్యమైన వైద్యం పొందవచ్చునని, వారికి అయిన ఖర్చును ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా పొందవచ్చునన్నారు. అనారోగ్య సమస్యలతో బాధపడుతూ అనేకమంది పేద ప్రజలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొనుచున్నారని వారికీ అండగా నిలవాలన్నదే చంద్రన్న కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారు. పేద ప్రజలకు ఎటువంటి సమస్య వచ్చిన కూటమి ప్రభుత్వం తక్షణమే స్పందిస్తుందన్నారు. ఇప్పటి వరకు నియోజకవర్గంలోని 276 మంది నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ. 2,86,93,616లు అందచేయటం జరిగిందన్నారు. ప్రభుత్వం చేసిన మంచి ప్రతీ ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన ప్రతీ హామీని నెరవేరుస్తుందని రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారు.. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి లోకేష్‌ను కలిసిన ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 27)

రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను వారి ఉండవల్లి నివాసంలో శుక్రవారం మర్యాదపూర్వకంగా ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా జనార్ధన్ భేటీ అంశాలు తెలియజేస్తూ ఒంగోలు నియోజకవర్గం , ప్రకాశం జిల్లాలోని పలు సమస్యలు వారి దృష్టికీ తీసుకు వెళ్లారు. ప్రధానంగా జిల్లాలోని ఆంధ్రకేసరి యూనివర్సిటీ అభివృద్ధి కి నిధులు మరియు టీచింగ్ స్టాఫ్ సమస్యను తీర్చాలని కోరారు. ఒంగోలు నియోజకవర్గంలో యువగలం పాదయాత్ర లో భాగంగా హామీ ఇచ్చిన అండరగ్రౌండ్ డ్రైనేజ్ త్వరగా మంజూరు చేయాలి అన్ని కోరారు. రాబోయే రోజుల్లో నియోజకవర్గంలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాల గురించి చర్చించడం, పూర్తి సహకారం అందించాలని కోరాను అన్ని తెలిపారు. లోకేష్ కూడా ఒంగోలు అభివృద్ధిలో తన పూర్తి సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు అన్ని తెలిపారు.

షణ్ముఖ వెలుగు
ePaper
www.shanmukhavelugu.com
3 | 28.06.25
శనివారం

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం



# సిమెంట్ కాంక్రీట్ పనులకు రూ.2 కోట్ల నిధులు మంజూరు

### జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, బాపట్ల, జూన్ 27)

అడవి పంచాయతీ ఈపూరు పాలెం స్ట్రెయిట్ కట్ కాలువ సిమెంట్ కాంక్రీట్ పనులకు 2 కోట్ల రూపాయలు నిధులు ప్రభుత్వం మంజూరు చేయడం (తరువాయి 4లో...)



# నారాయణ....నారాయణ...!!

### ఏపీడి ఆఫీసులో అవినీతి తిమింగలం
### లక్షల్లో వసూలు చేసిన సీఓ నారాయణ
### అతని పై చర్యలు ఎప్పుడో?
### రెండేళ్ళ తర్వాత బట్టబయలైన అవినీతి భాగోతం
### ఎవరి వాటాలు ఎంతో చూడాలి మరి...!




(షణ్ముఖ వెలుగు బ్యూరో, ప్రకాశం, జూన్ 27)

మార్కాపురం ఏపీడి క్లస్టర్‌లో అవినీతి తిమింగలం స్వేచ్ఛగా చెలరేగుతుంది. కంప్యూటర్ ఆపరేటర్‌గా విధులు నిర్వహిస్తున్న నారాయణ అనే ఉద్యోగి తక్కువ స్థాయి ఉద్యోగులను లక్ష్యంగా చేసుకుని, వారిని మోసం చేసి భారీగా డబ్బులు వసూలు చేసినట్టు ఆరోపణలున్నాయి. "మీకు ఎఫ్‌టిఈ ఇప్పిస్తాను" అనే ఆశ చూపించి లక్షల్లో వసూలు చేసిన ఈ వ్యవహారం రెండేళ్ల తర్వాత ఆలస్యంగా నేడు వెలుగు చూస్తోంది. ఒక్కో వ్యక్తి నుంచి రూ.10వేలు తన ఫోన్‌పే కు కొట్టించుకున్నాడు... అప్పట్లో పని చేసిన అధికారులకు వాటాలు అందాయో లేదో తేలాల్సి ఉంది. అధికారులు మాత్రం ఈ ఘోర అవినీతి మీద ఇప్పటి వరకు ఒక్క అడుగు కూడా ముందుకు వేయకపోవడం ప్రజలను, సిబ్బందిని ఆశ్చర్యానికి గురిచేస్తోంది.

**ఎఫ్‌టీఈ పేరుతో లక్షలు దోపిడీ**

ఏపీడి క్లస్టర్ పరిధిలో దాదాపు 60 మంది టెక్నికల్ అసిస్టెంట్లు పనిచేస్తున్నారు. వీరిలో సుమారు 40 మందికి పైగా ఎఫ్‌టీఈ (ఫిక్సిడ్ ట్యాన్డ్ ఎంప్లాయ్) గుర్తింపు లేదు. ఇదే దుర్భలతను అవకాశంగా మలుచుకున్న నారాయణ, "మీకు ఎఫ్‌టీఈ ఇప్పిస్తాను, మీ పేరు లిస్టులో పెడతాను, మళ్లీ రెగ్యులర్ ఉద్యోగం వస్తుంది అంటూ ఆశ చూపి ఒక్కొక్కరి నుండి రూ.10,000 చొప్పున వసూలు చేశాడు. వసూలు మొత్తం ఐదు లక్షల రూపాయలకు పైగానే ఉంటుందని అంచనా. కొందరి వద్ద డిజిటల్ చెల్లింపులుగా, మరికొందరి వద్ద నగదు రూపంలో డబ్బులు తీసుకున్నాడని పలువురు బాధితులు షణ్ముఖ వెలుగు దినపత్రికకు తెలిపారు. నారాయణ తన వ్యక్తిగత ఫోన్ నంబర్ (879....900)ను యుపిఐ ద్వారా చెల్లింపుల కోసం ఉపయోగించి ప్రభుత్వం విధించిన నిబంధనలను ఉల్లంఘించాడు. ఫోన్ పే, గూగుల్ పే వంటి యాప్‌ల ద్వారా కొన్ని వందల లావాదేవీలు జరిపినట్టు సమాచారం. ఈ డబ్బులతో ఎలాంటి ప్రభుత్వ కార్యక్రమాన్ని కూడా నడపలేదు. బదులుగా వాటిని పూర్తిగా తన స్వంత అవసరాలకు వినియోగించాడు.

**బాధితులకు మాయ మాటలు**

డబ్బులు తీసుకున్న తర్వాత, ఎఫ్‌టీఈగా గుర్తింపు కల్పించలేదు. 2023 నుంచి నేటి వరకు ఆ వ్యవహారం బయటకు పొక్కకుండా జాగ్రత్తలు తీసుకున్నాడు నారాయణ. డబ్బులు తిరిగి అడిగిన వారిలో కొంత మందికి మాత్రమే (5 నుంచి 10 మందికి) ఆ మొత్తాన్ని తిరిగి ఇచ్చాడు. మిగిలిన వారు నష్టపోయారు. ఇంకా దానికి మించి, డబ్బులు అడిగిన వారి పై ప్రత్యేక విచారణలు వేసి, వారిని పీల్చే ప్రయత్నం చేశాడు. "డబ్బు అడిగావు కదా?" అని వారి పై లొల్లి సృష్టించడమే కాదు, ఇతరులకు భయభ్రాంతులు కలిగించేందుకు ఉపయోగించాడు. ఇది ఒక విధంగా సైకలాజికల్ టార్చర్‌కు సమానం.

**అధికారులు ఎందుకు మౌనం**

ఇన్ని ఆరోపణలు వచ్చినా ఇప్పటివరకు నారాయణ పై ఎటువంటి పకడ్బందీ చర్యలు తీసుకోకపోవడం అసలెందుకు? ఇదే ఇప్పుడు ప్రజలు, ఉపాధి హామీ సిబ్బందిలో కలవరం రేపుతున్న ప్రశ్న. నారాయణ వెనుక ఉన్న రాజకీయ, పరిపాలనా బలాలు అతనిని రక్షిస్తున్నాయా? లేక అతను వసూలు చేసిన డబ్బులో ఉన్నతాధికారులకు వాటాల వాసన ఉందా? ఇటువంటి వ్యవహారాల్లో బాధితులను ఆదుకోవాల్సిన ప్రభుత్వ యంత్రాంగం మౌనంగా ఉండడం, అవినీతికి ఆశ్రయం ఇచ్చే చర్యగా భావించవచ్చు. ఇది నారాయణలే కాకుండా భవిష్యత్తులో మరిన్ని అవినీతి జలగలను పెంచేలా మారుతుందన్నది నిజం.

**సస్పెండ్ చేసి క్రిమినల్ కేసు నమోదు చేయాలి**

ప్రజలు, ఉద్యోగ సంఘాలు, స్థానిక సామాజిక సంఘాలు తీవ్రంగా స్పందిస్తున్నాయి. నారాయణ పై పూర్తి స్థాయిలో విచారణ జరిపించి, అతన్ని తక్షణమే సస్పెండ్ చేయాలని, అవసరమైతే పోలీసు విచారణకూ లోబడి చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఇటువంటి వ్యక్తులు ప్రభుత్వ సేవలో కొనసాగితే నిజాయితీగా పనిచేస్తున్న ఉద్యోగుల మనోస్థైర్యం చిచ్చరపిడుగులా కూలిపోతుంది.

**అధికారుల తీరుపై అసంతృప్తి**

ఈ విషయం మీద సంబంధిత శాఖ అధికారులు, జిల్లా అధికారులు స్పందించాల్సిన సమయం ఇది. నోరు మెదపకుండా కూర్చోవడం అంటే నేరానికి మౌనం అంగీకారంగా భావించవచ్చు. ఇప్పటికైనా న్యాయం జరగాలన్న ఆశతో బాధిత ఉద్యోగులు ఎదురు చూస్తున్నారు. న్యాయం ఆలస్యమైతే అది అన్యాయమే అవుతుంది. నిజంగా అధికారులకు నైతిక బాధ్యత ఉంటే నారాయణను వెంటనే సస్పెండ్ చేసి డబ్బులు తిరిగి చెల్లించేలా చర్యలు తీసుకోవాలి. నారాయణ వ్యవహారంపై మార్కాపురం ఎపిడిని సమాధానం కోరేందుకు పలు మార్లు ఫోన్ చేసినా వారు స్పందించలేదు.... మరి ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, ఉపాధి హామీ పథకం పీడీ లు చర్యలు చేపట్టకపోతే ఆ అవినీతి చీడ ఉన్నతాధికారులకు కూడా అంటే అవకాశం లేకపోలేదని ప్రజా సంఘాల నేతలు చెబుతున్నారు. మరి సదరు నారాయణ పై చర్యలు తీసుకుంటారో లేదో వేచి చూడాల్సిందే మరి...!

# దీపావళి నాటికి లబ్ధిదారులకు టిడ్కో ఇళ్ళు అందిస్తాం

### రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి నారాయణ

(షణ్ముఖ వెలుగు బ్యూరో, ప్రకాశం, జూన్ 27)

టిడ్కో ఇళ్లకు సంబంధించిన పెండింగ్ పనులను పూర్తి చేసి దీపావళి నాటికి లబ్ధిదారులకు వాటిని అందిస్తామని రాష్ట్ర పురపాలక , పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి నారాయణ తెలిపారు. ఒంగోలు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీకి సంబంధించిన కార్యకలాపాలపై సమీక్షించేందుకు శుక్రవారం ఆయన ఒంగోలు వచ్చారు. ప్రకాశం భవనంలో జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణ, మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, డిప్యూటీ మేయర్ వేమూరి సూర్యనారాయణలతో కలిసి మంత్రి సమీక్షించారు. అనంతరం సంబంధిత వివరాలను విలేకరుల సమావేశంలో ఆయన వివరించారు. టిడ్కో ఇళ్లను 300, 365, 430 చదరపు



అడుగుల విస్తీర్ణమైనవిగా మూడు కేటగిరీలుగా చేపట్టినట్లు చెప్పారు. వీటిలో 365, 430 చదరపు అడుగుల ఇళ్లను ముందుగా పూర్తిచేసి దీపావళి నాటికి లబ్ధిదారులకు అందిస్తామని ప్రకటించారు. గత ప్రభుత్వంలో ఇల్లు ఇవ్వకపోగా లబ్ధిదారుల పేరుతో బ్యాంకు లోన్ రైజ్ చేసిందని, ఈ రుణం రీపేమెంట్ కాకపోవటం వలన బ్యాంకు ఖాతాలు ఎన్.పీ. అయ్యాయని, ఈ విషయాన్ని బ్యాంకర్లు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకురావడంతో ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు బ్యాంకర్లకు రూ.140 కోట్లను చెల్లించామన్నారు. తద్వారా లబ్ధిదారులకు రుణాలు ఇచ్చేందుకు బ్యాంకర్లు ముందుకు వచ్చినట్లు మంత్రి తెలిపారు. ఇళ్ల నిర్మాణాలను పూర్తిచేసే ప్రక్రియ రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభమైందని, ప్రకాశం జిల్లాలో మరో 15 రోజుల్లో ఎల్ అండ్ టి సంస్థ ప్రతినిధులు నిర్మాణ పనులను చేపడతారని ఆయన వెల్లడించారు. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రవ్యాప్తంగా మిగిలిపోయిన 85 లక్షల టన్నుల చెత్తను అక్టోబర్ రెండో తేదీ నాటికి ఫ్రీజ్ చేసేలా చర్యలు చేపట్టామన్నారు. ఇప్పటికే 40 లక్షల టన్నుల చెత్తను ఫ్రీజ్ చేసినట్లు తెలిపారు. నాలుగేళ్లలో రాష్ట్రంలోని ప్రతి ఇంటికి కొళాయి ద్వారా రక్షిత మంచినీటిని సరఫరా చేస్తామన్నారు. బోర్లు నుండి కాకుండా నదుల వంటి ఉపరితల నీటి వనరుల నుంచి సరఫరా చేస్తామన్నారు. ఈ దిశగా టెండర్లు పిలిచినట్లు మంత్రి తెలిపారు. (తరువాయి 4లో...)

# తహశీల్దారా....మజాకా

### కార్యాలయంలో ఒకరుంటే ఒకరుండరు
### కుల, ఆదాయ సర్టిఫికేట్‌ల కోసం పడిగాపులు
### వెలిగండ్ల మండల తహసీల్దార్ కార్యాలయంలో వింత పరిస్థితులు

(షణ్ముఖ వెలుగు, కనిగిరి, జూన్ 27)

కనిగిరి నియోజకవర్గం వెలిగండ్ల మండలంలో తహశీల్దార్ కార్యాలయంలో వింత పరిస్థితులు ఉన్నాయి. ఏ సమస్య పరిష్కారం కోసం వచ్చినా ఒక అధికారి ఉంటే మరో అధికారి ఉండకపోవడం ఈ తహశీల్దార్ కార్యాలయంలో నిత్యం జరుగుతుండేది. దీంతో వచ్చిన అర్జీదారులు, లబ్ధిదారులు అధికారులతో పని చేయించుకోవాలంటే నరకం చూడాల్సిన పరిస్థితి దాపురించింది. విద్యార్థులకు అవసరమైన ఆదాయం, కుల ధృవీకరణ పత్రాలు కావాలన్నా రోజుల తరబడి తిరిగినా సర్టిఫికేట్లు రాని పరిస్థితి. ఈ సందర్భంగా అర్జీదారులు మాట్లాడుతూ సర్టిఫికెట్లు కోసం విద్యార్థుల తల్లిదండ్రులుగా తాము రోజు తహశీల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతూ అక్కడనే ఉదయం వచ్చి సాయంత్రం వరకు అక్కడనే కూర్చొని పోతున్నామన్నారు. ఒక ఆఫీసర్ ఉంటే ఒక ఆఫీసర్



4

# నియోజకవర్గ అభివృద్ధి పై సిఎం చంద్రబాబును కలిసిన మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, జూన్ 27)

మార్కాపురం నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును శుక్రవారం సాయంత్రం సచివాలయంలో మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి నియోజకవర్గ అభివృద్ధి పనులపై వినతి పత్రాన్ని సమర్పించారు. అనంతరం నియోజకవర్గంలోని పలు అభివృద్ధి పనుల పై సిఫార్సు లేఖల అంచనాలు అందజేశారు. వీటిలో మార్కాపురం పట్టణం నుండి రైల్వేస్టేషన్ రోడ్, మార్కాపురం నుండి తర్లుపాడు రోడ్, మార్కాపురం పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ఇందిరమ్మ కాలనీలో త్రాగునీరు, విద్యుత్, డ్రైనేజీ, దూపాడు సాగర్ కుడి కాలువ నుంచి మార్కాపురం పట్టణానికి త్రాగునీరు పైపులైన్ అభివృద్ధి వంటి సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి నిధులు కేటాయించి, త్వరితగతిన పూర్తి చేయటానికి ఆదేశించాలని విన్నవించారు. వీటి పై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందిస్తూ త్వరలోనే వీటన్నిటిపై దృష్టి సారించి నిధులు కేటాయిస్తామని తెలియజేశారని ఎమ్మెల్యే కందుల తెలిపారు.



# కలెక్టర్ అన్సారియాకు ఎపిడబ్ల్యుజెఎఫ్ అభినందనలు

### జర్నలిస్టుల పిల్లలకు 50 శాతం రాయితీకి నేతల వినతి
### సానుకూలంగా స్పందించిన కలెక్టర్



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 27)

ప్రకాశం జిల్లా కలెక్టర్ గా ఏ తమీమ్ అన్సారియా బాధ్యతలు చేపట్టి ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జర్నలిస్టులు అభినందనలు స్థానిక కలెక్టర్ చాంబర్లో శుక్రవారం కలెక్టర్ తమీమ్ అన్సారియాను జర్నలిస్టులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఎపిడబ్ల్యు జెఎఫ్ జిల్లా మాజీ అధ్యక్ష, కార్యదర్శులు గొట్టిపాటి నాగేశ్వర రావు, ఎస్‌వి బ్రహ్మం మాట్లాడుతూ జిల్లాను అభివృద్ధి పథంలో నడిపిస్తూ ప్రజానీకానికి నిత్యం సేవ చేయాలని పరితపించే కలెక్టర్ తమీమ్ అన్సారియా అని కొనియాడారు. బంగారు బాల్యం కార్యక్రమానికి స్కోచ్ అవార్డ్ సాధించటం సంతోషంగా ఉందన్నారు. పి4 కార్యక్రమ ప్రత్యేక మార్గదర్శిగా కలెక్టర్ వెట్టిచాకిరి నుంచి విముక్తి పొందిన బాధిత కుటుంబాలను దత్తత తీసుకోవాలనే నిర్ణయం అభినందనీమన్నారు. భవిష్యత్‌లో జిల్లాను అభివృద్ధి పథంలో నడిపిస్తారనే ఆశాభావం వ్యక్తం చేశారు. అదే విధంగా జిల్లాలోని జర్నలిస్టుల పిల్లలకు పాఠశాలలు, కళాశాలల్లో 50 శాతం రాయితీ ఇవ్వాలని జర్నలిస్టులు కలెక్టర్ ను కోరుతూ అర్జీ అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఎతమీమ్ అన్సారియా మాట్లాడుతూ జిల్లాను అభివృద్ధి పథంలో సడిపించడానికి మీడియా పాత్ర ఎంతో కీలకమైందన్నారు. అందరి-సహకారంతో జిల్లాను ప్రగతి పదంలో నడుపుతామన్నారు. జర్నలిస్టుల పిల్లలకు 50 శాతం రాయితీ రాయితీ, కోసం డిఇఒకు ప్రొసిడింగ్ ఆర్డర్స్ ఇస్తామని, ఉత్తర్వులు అమలు చేయాలని డిఈఓ ద్వారా మండల విద్యా శాఖాధికారులకు ఆదేశాలు ఇస్తామన్నారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో సినియర్ జర్నలిస్టులు షేక్ ఫైరోజ్ బేగ్, పి విజయభాస్కర్‌రెడ్డి, రవికిరణ్, ఎం అంజయ్య, పి9 మేనేజింగ్ డైరెక్టర్ పి కిరణ్ కుమార్, మీడియా కెమెరామెన్ అసోసియేషన్ అధ్యక్షులు వి నాగేశ్వరరావు, (తరువాయి 4లో...)

## కలెక్టర్ అన్సారియాకు ఎపిడబ్ల్యుజెఎఫ్ అభినందనలు



ఎపిడబ్ల్యుజెఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు వి భక్తవత్సలం, జిల్లా కార్యదర్శి దాసరి సునీల్, కోశాధికారి వి కోటయ్య, ఉపాధ్యక్షురాలు షేక్ ఖుషీదా, జిల్లా కమిటి సభ్యులు ఎం ప్రసాద్ బాబు, ప్రచార కమిటీ కార్యదర్శి ఎల్ రాజు, బొడ్డు శ్రీనివాసరావు, పి శ్రీనివాస్, కెమెరామెన్ టి బాలాజి కుమార్, జర్నలిస్టులు పాల్గొన్నారు.



## సిమెంట్ కాంక్రీట్ పనులకు రూ.2 కోట్ల నిధులు మంజూరు







జరిగిందని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి చెప్పారు. శుక్రవారం అదవి పంచాయ తీలోని ఈపురుపాలెం స్ట్రైట్ కట్ కాలువను జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వివాదానికి కారణమైన భూమిపై కమిటీ ఏర్పాటు చేశామన్నారు. "సి మౌత్" అభివృద్ధి కొరకు 2 కోట్లు మంజూరు అయ్యాయన్నారు. సి మౌత్ కాలువ వద్ద డ్రెడ్జింగ్ ద్వారా పూడిక వెలికితీత పనులు త్వరలో ప్రారంభించడానికి చర్యలు తీసు కుంటామని ఆయన చెప్పారు.సి మౌత్ " తీరా ప్రాంతంలో జెట్టి నిర్మాణం చేపడతామని చెప్పారు. జెట్టి నిర్మాణంతో మత్సకారులు పడవలు నిలుపుటకు సులువుగా ఉంటుందన్నారు. ఆరు నెలలో అభివృద్ధి పనులు పూర్తి చేస్తామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో బాపట్ల రెవిన్యూ డివిజనల్ అధికారి గ్లోరియా, తాసిల్దార్ సలీమా, తదితరులు పాల్గొన్నారు.

## వేటపాలెంలో విజిలెన్స్ అధికారుల తనిఖీలు

### దేశాయిపేట, పుల్లరిపాలెం ఇసుక క్వారీల పరిశీలన

**(షణ్ముఖ వెలుగు, వేటపాలెం, జూన్ 27)**



ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమ ఇసుక తవ్వకాలు జరుగుతున్న ఇసుక క్వారీల యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామని ప్రకాశం జిల్లా రీజనల్ విజిలెన్స్ స్క్వాడ్ అధికారులు హెచ్చరించారు. వేటపాలెంలో ఇసుక అక్రమ తవ్వకాల విషయమై ద్వారా వేటపాలెంకు చెందిన ఎన్ నాగార్జునరెడ్డి ఈ మెయిల్ ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు కు చేసిన ఫిర్యాదు విషయమై మైనింగ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఆదేశాల మేరకు శుక్రవారం ఉదయం మండలంలోని దేశాయిపేట సర్వే నెంబరు 22/2 వ్యవసాయ భూమిలో గత ఆరు మాసాలుగా జరుగుతున్న ఇసుక అక్రమ తవ్వకాలను విజిలెన్స్, రెవిన్యూ అధికారులు తనిఖీలు నిర్వహించారు. గురువారం వరకు ఇసుక త్రవ్వకాలు నిర్వహించిన ఆవుల అశోక్ ఆధ్వర్యంలోని ఇసుక అక్రమ రవాణా దారులు ఇసుక తవ్వకాల ఆనవాళ్లు మాయం చేసే పనిలో భాగంగా ట్రాక్టర్ తో నేలను చదును చేయడంతో పాటు ట్రాక్టర్స్ తో దున్నివేసిన విషయాన్ని అధికారులు గుర్తించారు. గురువారం రెవెన్యూ అధికారుల తనిఖీలు సందర్భంగా క్వారీలో ఉన్న హిటాచి 70 జెసిబి, ట్రాక్టరు, లారీలను వారి వద్ద నుండి తరలించిన విషయం రెవెన్యూ సిబ్బంది విజిలెన్స్ అధికారులకు తెలిపారు. పచ్చని పంట పొలాల మధ్య సుమారు నాలుగు ఎకరంల విస్తీర్ణంలో ఇసుక త్రవ్వకాలు జరిగినట్లుగా గుర్తించిన అధికారులు ఇసుక తవ్వకాలు జరిపిన భూమి సంబంధించి జియో కోఆర్డినేట్స్ నమోదు చేసుకున్నారు. రెవిన్యూ రికార్డ్స్ ప్రకారం పట్టా దారు అయిన కొత్తగొర్ల సుజాత కు ఇసుక త్రవ్వకాలకు సంబంధించి నోటీసులు జారీ చేస్తామని విజిలెన్స్ అధికారి చల్లా సురేష్ కుమార్ రెడ్డి తెలిపారు. ఇసుక త్రవ్వకాలు జరుగుతున్న వ్యవసాయ భూమికి సంబంధించి పట్టాదారు పూర్తి సమాచారం, రెవిన్యూ రికార్డ్స్ ను విజిలెన్స్ కరించారు. ఫిర్యాదుదారుని విచారించిన సందర్భంలో గత నాలుగు రోజులుగా ఆవుల అశోక్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ ఇసుక క్వారీ నుండి పొట్టి సుబ్బయ్య పాలెం పరిధిలో ఏర్పాటు చేసిన వెంకీస్ బీచ్ సెరెనిటీ రియల్ ఎస్టేట్ వెంచర్‌కు సుమారు 700 కు పైగా ట్రక్కులు ఇసుక అక్రమ రవాణా జరిగినట్లు తెలిపారు. గత ఫిబ్రవరి 28న ఇదే ఇసుక క్వారీ తవ్వకాలను తనిఖీ చేసిన జిల్లా మైనింగ్, రెవిన్యూ అధికారులు ఇసుక అక్రమ తవ్వకాలకు సంబంధించి పెనాల్టీలు విధించి కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపినప్పటికీ, రోజు వరకు ఎటువంటి చర్యలు చేపట్టకుండా అవినీతికి పాల్పడి ఇసుక అక్రమ తవ్వకాలను ప్రోత్సహించారని ఆరోపించారు. ఈ తనిఖీలలో చల్లా సురేష్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలోని ప్రకాశం జిల్లా రీజినల్ విజిలెన్స్ స్క్వాడ్ తోపాటు దేశాయిపేట 2 విఆర్ఓ తన్నీరు కృష్ణవేణి, పుల్లరి పాలెం విఆర్ఓ పురుషోత్తం, ఫిర్యాదుదారుడు ఎన్ నాగార్జునరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**వాన్పిక్ భూములు పరిశీలన**

దేశాయిపేట లో తనిఖీలు అనంతరం విజిలెన్స్, రెవిన్యూ అధికారులు మండలంలోని పుల్లరి పాలెం పంచాయితీ సర్వే నెంబరు 179 వాన్ పిక్ భూములను పరిశీలించారు. వాన్ పిక్ భూములలో అక్రమ ఇసుక తవ్వకాలకు సంబంధించి మైనింగ్ అధికారులకు ఫిర్యాదు చేయవలసిందిగా ఫిర్యాదుదారునికి విజిలెన్స్ అధికారులు సూచించారు.

## దీపావళి నాటికి లబ్ధిదారులకు టిడ్కో ఇళ్ళు అందిస్తాం





మున్సిపాలిటీలలో తాగునీటితోపాటు పారిశుద్ధ్యము, రోడ్లు, డ్రైనేజీలు వంటి మౌలిక సదుపాయాల కల్పనకు తొలి ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు. ఒంగోలులో రోడ్ విస్తరణ వలన నష్టపోయే వారికి టిడిఆర్ బాండ్స్ ఇస్తామని ప్రకటించారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ ఇబ్బందికరంగా ఉన్నప్పటికీ అపార అనుభవంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గాడిలో పెడుతున్నట్లు తెలిపారు. ప్రజల సంక్షేమానికీ, అభివృద్ధికీ ప్రభుత్వం సమ ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు. అధికారం చేపట్టిన వెంటనే హామీల అమలుపై దృష్టి పెట్టామన్నారు. సంక్షేమ పెన్షన్లు, మహిళలకు మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, ఎంతమంది పిల్లలు ఉన్నా తల్లికి వందనం వంటి పథకాలను ఇప్పటికే అమలు చేశామని మంత్రి చెప్పారు. ఆగస్టు 15వ తేదీ నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కూడా కల్పిస్తామని ముఖ్యమంత్రి ప్రకటించినట్లు గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటూ రైతులకు ఆర్థిక సహాయం చేయటానికి చర్యలు తీసుకుంటున్నట్లు ప్రకటించారు. పేదల ఆకలి తీర్చేందుకు అన్న క్యాంటీన్లను పునఃప్రారంభించామని, వీటిలో రెండు లక్షల 25 వేల మంది భోజనం తింటున్నట్లు మంత్రి చెప్పారు. ఈ దృష్ట్యా గ్రామీణ ప్రాంతాల్లోనూ అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేయబోతున్నట్లు వివరించారు. రాష్ట్రానికి పరిశ్రమలు తీసకొచ్చి హామీ ఇచ్చినట్లుగా 20 లక్షల ఉద్యోగాలు కల్పించడానికి కట్టుబడి ఉన్నామని మంత్రి నారాయణ స్పష్టం చేశారు. ఈ సమీక్ష సమావేశంలో ఒంగోలు మున్సిపల్ కమిషనర్ కె.వెంకటేశ్వరరావు, అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ అధికారులు పాల్గొన్నారు.

## తహశీల్దారా....మజాకా

ఉండడని వాపోయారు. కాలేజీలలో సర్టిఫికెట్లు సబ్మిట్ చేయటానికి టైం కూడా దగ్గర పడుతుందని తమ పిల్లలు ఆందోళనకు గురవుతున్నారన్నారు. గురువారం స్థానిక తాహశీల్దార్ వచ్చినారు....కంప్యూటర్ ఆపరేటర్లు లేరని రేపు రండి అనటంతో శుక్రవారం వచ్చారు. శుక్రవారం తహశీల్దార్ సెలవు తీసుకున్నాడని తోటి ఉద్యోగులు చెప్పడం ఆశ్చర్యాన్ని కల్గించింది. ఇలా ఒక అధికారి వస్తే ఇంకో అధికారి కార్యాలయంలో కనిపించరు. దీంతో మాకు సర్టిఫికెట్లు రోజుల తరబడి పెండింగ్లో ఉండిపోతున్నాయని వాపోయారు. కనీసం కనిగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి చొరవ తీసుకొని విద్యార్థులను ఇబ్బంది పెట్టకుండా త్వరగా ఆ సర్టిఫికెట్లు ఇప్పించే విధంగా అధికారుల పై ఒత్తిడి తీసుకువచ్చి విద్యార్థులకు సర్టిఫికేట్లు త్వరగా అందేలా చర్యలు తీసుకోవాలని వారు మీడియా ముఖంగా వేడుకున్నారు.

## ప్రజలు నాణ్యమైన నూనె ఉత్పత్తులను వినియోగించుకోవాలి

### జిల్లా కలెక్టర్ జె వెంకటమురళి







**(షణ్ముఖ వెలుగు, బాపట్ల, జూన్ 27)**

ప్రజలు నాణ్యమైన నూనె ఉత్పత్తులను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ జె వెంకటమురళి అన్నారు. శుక్రవారం కర్లపాలెం మండలం యాజిలి గ్రామంలో పి.ఎం.ఎఫ్.ఎం.ఇ ఫుడ్ ప్రసాసింగ్ యూనిట్ ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గానుగ ద్వారా ఉత్పత్తి చేసిన నూనెలు కల్తీ లేకుండా నాణ్యంగా ఉంటాయన్నారు. యాజిలి గ్రామంలో పి.ఎం.ఎఫ్.ఎం.ఇ పథకం క్రింద ఫుడ్ ప్రాసెస్సింగ్ యూనిట్ మంజూరు చేయడం జరిగిందని ఆయన చెప్పారు. యూనిట్ పనితీరును సంతృప్తి కరంగా ఉందన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ఉత్పత్తి చేసిన వంట నూనెను కలెక్టర్ కోనుగోలు చేశారు.ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాసరావు, బాపట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి పి.గ్లోరియా, తదితరులు పాల్గొన్నారు.

## పోయిన ఫోన్ రికవరి చేసిచ్చిన ఎర్రగొండపాలెం ఎస్ఐ చౌడయ్యకు కృతజ్ఞతలు



**(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, జూన్ 27)**

ఇటీవల యర్రగొండపాలెం పట్టణంలో కొలుకుల రోడ్డులో ఫోన్ పోయింది అని పోలీస్ స్టేషన్‌లో శ్రీనివాస్ నాయక్ ఎస్ఐ చౌడయ్యకు ఫిర్యాదు చేశాడు. దీని పై ఎస్ఐ ట్రేస్ చేసి సెల్ ఫోన్ రికవరీ చేసి శుక్రవారం పోలీస్ స్టేషన్‌లో బాధితుడు శ్రీనివాస్ నాయక్‌కు ఫోన్‌ను అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస నాయక్ ఎస్ఐ చౌడయ్యకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## పురుగుమందు తాగి యువతి ఆత్మహత్యాయత్నం

### ప్రేమించి పెళ్లి చేసుకుంటానని నమ్మించి మోసం చేశారని ఆరోపణ

### ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 27)**

ప్రేమించి పెళ్లి చేసుకుంటానని నమ్మించి మోసం చేశారని ఒంగోలు నగరంలోని బలరాం కాలనీకి చెందిన వెల్లేపు హైమావతి అనే యువతి పురుగుమందు తాగి ఆత్మహత్యాయత్నం చేసుకున్న సంఘటన ఆలస్యంగా వెలుగులకు వచ్చింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం ఒంగోలు బలరాం కాలనీకి చెందిన వల్లెపు శ్రీను పూర్ణ కుమార్తె హైమావతి బీఎస్సీ నర్సింగ్ మొదటి సంవత్సరం పూర్తి చేసి సమయంలో అదే ప్రాంతానికి చెందిన షేక్ అమిత్ అనే యువకుడు ప్రేమించాడని మేము అంగీకరించలేదని మమ్ములను బెదిరించి తన కుమార్తెను లొంగదీసుకున్నారని తల్లి ఆవేదన వ్యక్తం చేశారు. గత ఐదు సంవత్సరాల నుండి ప్రేమిస్తున్నానని త్వరలో పెళ్లి చేసుకుంటానని మాయమాటలు చెప్పి నా కుమార్తెను వశపరుచుకున్నాడని తెలిపింది. గత మూడు నెలల నుండి తన కుమార్తెను అహమ్మద్ ఇంటికి తీసుకెళ్లి





అక్కడే ఉంచుకుంటూ కట్నం తీసుకొని రమ్మని ఆ అబ్బాయి వాళ్ళ అమ్మ ద్వారా ఫోను చేయించేవాడని అన్నారు. తమ స్తోమతకు తగ్గట్టుగా రెండు లక్షలు కట్నంగా ఇస్తామని చెప్పినప్పటికీ తన కుమారుడు ప్రభుత్వ ఉద్యోగి అని అందుకోసం పది లక్షల రూపాయలు ఇస్తేనే నీ కూతురు చేత కాపురం చేపిస్తానని చెప్పి ఆ అబ్బాయి చేత తన కుమార్తెను కొట్టి బయటకు నెట్టారని మనస్తాపంతో ఆదివారం సాయంత్రం ఎలుకలు మందు తీసుకొని ఆత్మహత్యాయత్నం చేసుకుందని అన్నారు. వెంటనే తన బిడ్డను తరలించామని తమ కుమార్తెకు జరిగిన అన్యాయాన్ని అడిగేందుకు అహమ్మద్ ఇంటికి వెళ్ళగా ఇతర ప్రాంతాలను నుండి తీసుకొచ్చిన వ్యక్తులతో దాడి చేయంచి ఇబ్బందులకు గురి చేశారని తన కుమార్తె పరిస్థితి విషమంగా ఉందని తమకు న్యాయం చేయాలని అభ్యర్థించారు. వెంటనే అహ్మద్ పై కేసు నమోదు చేసి తమకు న్యాయం చేయాలని వారు కోరారు.

# అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుంది

## రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి



(షణ్ముఖ వెలుగు, కొండపి ఇన్‌ఛార్జి, జూన్ 27)

అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. కొండపి నియోజకవర్గం, సింగరాయకొండలో 61 లక్షల రూపాయలతో నిర్మించనున్న అన్నా క్యాంటీన్ నూతన భవన నిర్మాణానికి శుక్రవారం జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియాతో కలసి రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి శంఖుస్థాపన గావించి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ పేదల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. 2014–19 లో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని అన్నా క్యాంటిన్లను ప్రారంభించగా, గత ప్రభుత్వం వాటిని మూసివేయడం జరిగిందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం అన్న క్యాంటీన్లను తిరిగి ప్రారంభించి రూ.5 కే పేదల ఆకలి తీర్చుతున్నామన్నారు. అలాగే దివ్యాంగులు, వృద్ధుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ఇంటి వద్దకే రేషన్ అందచేయడం జరుగుచున్నదన్నారు. కుటుంబంలో ఎంత మంది పిల్లలు వున్నా తల్లికి వందనం ఇస్తున్నామని, దీపం పథకం2 ను, పించన్ల పెంపు వంటి కార్యక్రమాలను అమలు చేస్తూ పేదల సంక్షేమ ప్రభుత్వంగా పనిచేస్తున్నదన్నారు. నేడు రాష్ట్ర ప్రభుత్వం ప్రతి పనిలో నాణ్యత, పారదర్శకతతో పనిచేస్తున్నదని, అలాగే సంక్షేమ కార్యక్రమాల అమలు తీరును ప్రజల నుండి ప్రజాస్పందన తీసుకుని సంక్షేమం, అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లడం జరుగుచున్నదన్నారు. శుక్రవారం సింగరాయకొండలో శంఖుస్థాపన చేసుకున్న అన్నా క్యాంటీన్‌ను అక్టోబర్ 2 నాటికి పూర్తి చేసి ప్రారంభించుకునేలా నిర్మాణ పనులను పూర్తీ చేసేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు.

ఒక్క మెసేజ్ తో ప్రజా సమస్యలు పరిష్కరిస్తున్నామని, ఇది మంచి ప్రభుత్వం, ప్రజల మన్నలు పొందుతున్న ప్రభుత్వం అన్నారు. జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ ఈ రోజు సింగరాయకొండలో 61 లక్షలతో నిర్మించుకుంటున్న అన్నా క్యాంటిన్ నిర్మాణానికి కృషి చేసిన మంత్రివర్యులు డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ రానున్న మూడు నెలల్లో ఈ అన్నా క్యాంటిన్ నిర్మాణం పూర్తీ అయ్యేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ అన్నా క్యాంటిన్ ఏర్పాటు వలన ఈ ప్రాంత పేద ప్రజలకు ఎంతగానో ఉపయోగంగా ఉంటుందన్నారు.

అనంతరం ఎస్సీ బాలుర వసతి గృహాన్ని సందర్శించి జరుగుచున్న ఆధునీకరణ పనులను మంత్రివర్యులు డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియాతో కలసి పరిశీలించారు. ఆధునీకరణ పనులు త్వరితగతిన, నాణ్యతతో పనులను పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమాల్లో ఒంగోలు ఆర్డిఓ లక్ష్మి ప్రసన్న, పబ్లిక్ హెల్త్ ఈఈ శ్రీనివాస సంజయ్, సాంఘిక సంక్షేమ శాఖ డిడి లక్ష్మా నాయక్, మండల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.





# గాయత్రి పెట్రో పవర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు తనయుడు రాకేష్ వర్మ





(షణ్ముఖ వెలుగు, బాపట్ల, జూన్ 27)

బాపట్ల నియోజకవర్గం కర్లపాలెం రోడ్డులో ఎఫ్‌సీఐ గోడౌన్స్ పక్కన బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు తనయుడు వేగేశన రాకేష్ వర్మ నూతన గాయత్రి పెట్రో పవర్ (పెట్రోల్ బంక్) ని ముఖ్య అతిథులుగా బాపట్ల జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య, బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబుతో కలిసి బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు పాల్గొని ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ఎమ్మెల్యే నరేంద్ర వర్మ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ గ్లోరియా, ఎంఆర్ఓ సలీమా, బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి, మాజీ ఎమ్మెల్యే చీరాల గోవర్ధన్ రెడ్డి,బాపట్ల నియోజకవర్గ పరిశీలకులు బొంతు శివసాంబిరెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ కావూరి శ్రీనివాసరెడ్డి, జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ,బిజెపి నాయకులు యార్లగడ్డ లక్ష్మీనారాయణ, బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ ప్రెసిడెంట్ ముప్పలనేని శ్రీనివాసరావు, బాపట్ల పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు,బాపట్ల మండల పార్టీ అధ్యక్షులు ముక్కామల సాంబశివరావు, కర్లపాలెం మండల పార్టీ అధ్యక్షులు ఏపూరి భూపతిరావు, పిట్టలవానిపాలెం మండల పార్టీ అధ్యక్షులు అఫ్జల్, తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, బాపట్ల నియోజకవర్గ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





## యడవల్లి విద్యార్థికి ట్రిపుల్ ఐటీలో సీటు

(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, జూన్ 27)



రాచర్ల మండలంలోని యడవల్లి గ్రామానికి చెందిన మొర్రి సుమంత్‌కు ఇటీవల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విడుదల చేసిన ట్రిపుల్ ఐటీ ఫలితాలల్లో కడప జిల్లాలోని ఇడుపులపాయలోని ఆర్కే వ్యాలీ క్యాంపస్ నందు సీట్ వచ్చిందని తల్లిదండ్రులు తెలిపారు. మొర్రి సుమంత్ పదో తరగతిలో మంచి మార్కులు సాదించడంతో ట్రిపుల్ ఐటీ సీట్ వచ్చింది. సుమంత్ మాట్లాడుతూ చదువును ఇష్టపడి చదివితే ఫలితం పొందగలమన్నారు. తనకు తన తండ్రి డాక్టర్ మొర్రి పిచ్చయ్య ఆదర్శమన్నారు. వీరు అల్లినగరంజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హిందీ ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా మొర్రి సుమంత్‌ను పాఠశాల సిబ్బంది, గ్రామస్తులు, బంధుమిత్రులు అభినందించారు.

## ప్రజల సమస్యలకు పరిష్కారం చూపాలి కలెక్టర్‌ను కోరిన కొనకనమిట్ల మండల నేతలు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 27)

ప్రకాశం జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా శుక్రవారం కొనకనమెట్ల మండల నాయకులు ఆమెకు బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మండలంలో ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యల పై వినతి పత్రం అందజేసి వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని విన్నవించారు. వారి సమస్యల పట్ల కలెక్టర్ సానుకూలంగా స్పందించినట్లు నాయకులు తెలిపారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో కొనకనమిట్ల మండల పార్టీ అధ్యక్షుడు మూరబోయిన బాబురావు యాదవ్, గొట్లగట్టు సర్పంచ్ పెరికేసి సుఖదేవ్ (బూన్), కనకం నరసింహారావు, బాపతి కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## బంగారు బాల్యంపై సమావేశం




(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, జూన్ 27)

మండలంలో బంగారు బాల్యం పై మండల స్థాయిలో అందరు పంచాయతీ కార్యదర్శులు, మహిళా పోలీస్‌లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశం నందు డిజేబుల్ చిల్డ్రన్స్ ను గుర్తించుట జరుగుతుంది. సర్వే త్వరగా పూర్తి చేయాలని అందరిని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రంగ సుబ్బరాయుడు పాల్గొన్నారు.

## బదిలీ పై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మానం



(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, జూన్ 27)

మండలంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల, పొదిలికొండ పల్లెలో గత 8 సంవత్సరాలుగా ఉపాధ్యాయులుగా పని చేస్తూ ఇటీవల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహించిన ఉపాధ్యాయుల బదిలీలల్లో భాగంగా హిందీ ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న మొర్రి పిచ్చయ్య బదిలీపై కొమరోలు మండలంలోని అల్లినగరం జిల్లా ఉన్నత పాఠశాలకు, ఫిజికల్ సైన్స్ టీచర్ గా పనిచేస్తున్న జక్కా రమాదేవి బదిలీపై గిద్దలూరు పట్టణంలోని బాలికలోన్నత పాఠశాలకు, ఫిజికల్ డైరెక్టర్ గా పని చేస్తున్న జగజ్జీవన్ కుమార్ బదిలీపై గిద్దలూరు పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, యాదవ బజార్ కు బదిలి కాబడ్డారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు యం.వెంకట సుబ్బారెడ్డి అధ్యక్షతన ఆత్మీయ వీడ్కోలు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసి ముగ్గురిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బదిలీపై వెళ్ళిన ఉపాధ్యాయులు ఈ పాఠశాలతో తమ అనుబంధాలను, తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. విద్యార్థులకు విద్యాపరమైన విషయాలను తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది జనార్ధన్ రెడ్డి, నాగేందర్ రెడ్డి, బాలసుందరం, సుబ్బారావు, చంద్రకళ నాగరాజు, శైలజ, తదితరులు పాల్గొన్నారు.

# బస్సులు తప్పనిసరిగా ఫిట్‌నెస్ సర్టిఫికేట్‌లు కలిగి ఉండాలి



(షణ్ముఖ వెలుగు, బాపట్ల, జూన్ 27)
వేసవి సెలవులు ముగించుకుని, స్కూళ్లు, కళాశాలలు పునః ప్రారంభం అయిన సందర్భంగా స్కూల్ బస్సులన్ని తప్పని సరిగా ఫిట్నెస్ సర్టిఫికేట్ కలిగి ఉండాలని సంబంధిత విద్యాసంస్థలను డిస్ట్రిక్ట్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ టి కె పరంధామరెడ్డి కోరారు. స్కూలు బస్సులపై ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తామని, ఫిట్నెస్ సర్టిఫికెట్ లేకుండా పట్టుబడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. స్కూలు పిల్లల విషయంలో అశ్రద్ధ తగదని, ఫిట్నెస్ సర్టిఫికెట్ రెన్యువల్ చేయించుకుని, వారు ఎవరైనా ఉంటే తక్షణమే రిపేర్లు కంప్లీట్ చేయించుకొని ఫిట్నెస్ సర్టిఫికెట్ పొందాలని సూచించారు. తగిన డ్రైవింగ్ లైసెన్స్ లేని వారిని డ్రైవర్లు గా నియమించ వద్దని, డ్రైవర్లకు అరోగ్య పరీక్షలు నిర్వహించి అర్హులైన డ్రైవర్లను మాత్రమే బస్సులను నడువుటకు అనుమతించాలని విద్యా సంస్థల యజమానులను డి.టి.ఓ కోరారు. డ్రైవర్లందరూ తమ ఆరోగ్యం పట్ల తగిన జాగ్రత వహించాలని, ఆరోగ్యంగా ఉన్నప్పుడు మాత్రమే వారు సురక్షితమైన డ్రైవింగ్ చేయగలుగుతారన్నారు. మద్యం సేవించి గాని సెల్ ఫోన్ నడుపుతూ గాని వాహనాలను నడపవద్దని అలా చేయడం అత్యంత ప్రమాదకరమని డ్రైవర్లకు డి.టి. ఓ సూచించారు. ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడువుతూ తమ తనిఖీలలో పట్టుబడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# ఇంద్ర బస్సు సౌకర్యం కల్పించాలని వినతి పత్రం అందజేత

## ఇంద్ర బస్సు సౌకర్యం లేక ప్రైవేట్ బస్సులు అధిక చార్జీలు వసూలు చేస్తున్నారు

## కాటామాల చెన్నకేశవరావు



(షణ్ముఖ వెలుగు, కంభం, జూన్ 27)
షెడ్యూల్ కులాల హక్కుల పరిరక్షణ సొసైటీ రాష్ట్ర అధ్యక్షుడు కాటమలు చెన్నకేశవరావు శుక్రవారం విజయవాడలో గిద్దలూరు నుంచి హైదరాబాదు వెళుటకు ఇంద్ర బస్సు లేని కారణంగా ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారనే విషయం పై ఏ పిఎస్ఆర్టీసి మేనేజింగ్ డైరెక్టర్ ద్వారకా తిరుమలరావును, ఈడి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆపరేషన్స్ అప్పలరాజుని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. గిద్దలూరు ఆర్టీసీ డిపో పెట్టినప్పటి నుండి కూడా ఇంత వరకు వయా కంభం మార్కాపురం మీదుగా హైదరాబాద్ వెళ్ళుటకు ఇంద్ర బస్సును ఏర్పాటు చేయకపోవడం వలన ప్రైవేటు ట్రావెల్స్ దాదాపు ప్రతి రోజు వెయ్యి మంది ప్యాసింజర్స్ దగ్గర డబల్ రేట్స్ తీసుకుని సొమ్ము చేసుకుంటున్నారని ఈ విషయం పై మేనేజింగ్ డైరెక్టర్ తిరుమలరావును రిక్వెస్ట్ చేయక కచ్చితంగా ఏర్పాటు చేస్తామని హామీ అందించారు.

# 28న బేస్తవారిపేట విశ్రాంత ఉద్యోగుల సంఘ ఎన్నికలు

## రిటైర్డ్ ఉద్యోగుల సంఘ రాష్ట్ర కార్యదర్శి రవీంద్రారెడ్డి

(షణ్ముఖ వెలుగు, బేస్తవారిపేట, జూన్ 27)
బేస్తవారిపేట విశ్రాంత ఉద్యోగుల సంఘ ఎన్నికలు ఈ నెల 28వ తేదీ నిర్వహించనున్నట్లు విశ్రాంత ఉద్యోగుల సంఘ రాష్ట్ర కార్యదర్శి జి రవీంద్రనాథరెడ్డి తెలిపారు. 28వ తేదీ ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ 12 గంటల నుంచి ఒంటి గంట వరకు నామినేషన్ల ఉపసంహారణ, ఒంటి గంట నుండి మూడు గంటల వరకు ఓటింగు, ఓటింగ్ నిర్వహించిన వెంటనే కౌంటింగ్ కార్యక్రమము తదుపరి ఫలితాల ప్రకటన జరుపనున్నట్లు ఆయన తెలిపారు. ఈ ఎన్నికలలో అధ్యక్ష పదవికి, నలుగురు ఉపాధ్యక్షులు, ఒక ప్రధాన కార్యదర్శి, ముగ్గురు జాయింట్ సెక్రెటరీలు ఒక ఆర్గనైజింగ్ సెక్రెటరీ, ఒక కోశాధికారి పోస్టులకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఎన్నికల అధికారి, విశ్రాంత ఉద్యోగుల సంఘ రాష్ట్ర కార్యదర్శి జి రవీంద్రనాథ్ రెడ్డి తెలిపారు.

# లబ్దిదారులకు రుణాలు మంజూరు చేయడంలో బ్యాంకర్లు ఉదారతతో వ్యవహరించాలి

## జిల్లా కలెక్టర్ ఎ తమీమ్ అన్సారియా







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 27)
కౌలు రైతులకు, అల్పాదాయ వర్గాలకు, స్వయం సహాయక సంఘాలకు, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు, పిఎం సూర్యఘర్ యోజన పథకం లబ్దిదారులకు రుణాలు మంజూరు చేయడంలో బ్యాంకర్లు ఉదారత తో వ్యహారించాలని జిల్లా కలెక్టర్ ఎ తమీమ్ అన్సారియా పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని సమావేశహాలులో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా అధ్యక్షతన డిస్ట్రిక్ట్ కన్సల్టెటివ్ కమిటీ, డిస్ట్రిక్ట్ లెవెల్ రివ్యూ కమిటీ బ్యాంకర్స్ సమావేశం జరిగిందన్నారు. ఈ సమావేశంలో.. జిల్లాలోని అన్ని బ్యాంకులకు నిర్దేశించిన పలు రకాల ఋణ లక్ష్యాలు, సాధించిన ప్రగతిని ఆయా బ్యాంకుల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ పథకాలకు సంబంధించి లబ్దిదారులకు బ్యాంకర్లు విరివిగా రుణాలు మంజూరు చేసి నిర్దేశిత లక్ష్యాలను సాధించాలన్నారు. ముఖ్యంగా కౌలు రైతులకు రుణాల మంజూరు, పిఎం సూర్య ఘర్ పథకం క్రింద లబ్దిదారులకు రుణాలు మంజూరు చేయడంలో బ్యాంకర్లు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. 2025-26 ఆర్ధిక సంవత్సరానికి గాను జిల్లా క్రెడిట్ ప్లాన్ లక్ష్యం రూ.25,045.91 కోట్లగా నిర్ణయించడం జరిగిందని ఈ లక్ష్య సాధనకు బ్యాంకర్లు తమ వంతు కృషి చేయాలన్నారు. 2024-25 ఆర్ధిక సంవత్సరానికి గాను జిల్లా క్రెడిట్ ప్లాన్ లక్ష్యం రూ.20,591.18 కోట్ల గా నిర్ణయించగా, 2025 మార్చి 31వ తేదీ నాటికి 25,444.91 కోట్ల రుణాలు అందచేసి 123.57 ఆర్థిక ప్రగతిని సాధించడం జరిగిందన్నారు. 2025-26 ఈ ఆర్థిక సంవత్సరంలో పంట రుణాలకు సంబంధించి ఖరీఫ్ లో రూ.4197.42 కోట్లు, రబీ లో రూ. 6040.00 లక్ష్యం గా నిర్దేశించడం జరిగిందని, ఈ ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించిన లక్ష్యం మేరకు సీసీఆర్సి కార్డ్ ఉన్న ప్రతి కౌలు రైతుకు వారి అర్హత మేరకు రుణాలు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్, బ్యాంకర్లకు సూచించారు. జిల్లాలో పశు, మత్స్య సంపదను వృద్ధి చేసేలా రుణాలను అందజేసి, పాడి రైతులను, మత్స్యకారులను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ , బ్యాంకర్లను కోరారు. అలాగే జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ద్వారా ఈ ఆర్థిక సంవత్సరం 2024-25లో 32,657 స్వయం సహాయక సంఘాలకు 1671.03 కోట్ల రూపాయాల రుణాలు మంజూరు లక్ష్యం కాగా, 2025 మార్చి 31వ తేదీ నాటికి 17,584 స్వయం సహాయక సంఘాలకు 1421.28 కోట్ల రూపాయాల రుణాలు మంజూరు చేసి 85.05 శాతం లక్ష్యాన్ని సాధించడం జరిగిందన్నారు. అలాగే మెప్మా ద్వారా ఈ ఆర్థిక సంవత్సరంలో 2620 స్వయం సహాయక సంఘాలకు 104.80కోట్ల రూపాయాల రుణాలు మంజూరు లక్ష్యం కాగా, 2025 మార్చి 31వ తేదీ నాటికి 4255 స్వయం సహాయక సంఘాలకు 681.85 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేద ప్రజల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని, అందుకు సంబంధించి అర్హత పొందిన లబ్దిదారులకు నిర్దేశించిన లక్ష్యం మేరకు రుణాలు అందించాలని బ్యాంకు అధికారులను ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన, ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన పథకాలపై క్షేత్ర స్థాయిలో విస్తృతంగా ప్రజలకు, రైతులకు అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలని, ఈ అవగాహన కార్యక్రమాల్లో స్వయం సహాయక సంఘాల సభ్యులను భాగస్వాములను చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. క్షేత్ర స్థాయిలో వ్యవసాయ శాఖ ద్వారా జరుగుచున్న పొలంబడి కార్యక్రమంలో బ్యాంకర్లు కూడా పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, బ్యాంకర్లను ఆదేశించారు. ప్రధాన మంత్రి జనధన్ యోజన,ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన ,ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన,అటల్ పెన్షన్ యోజన, వంటి ఆర్థిక స్వావలంబన పథకాలపై ప్రజలకు వచ్చే జులై 1వ తేదీ నుంచి సెప్టెంబర్ 30 వరకు విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. బ్యాంకర్లు విధిగా ఆర్థిక అక్షరాస్యత డిజిటల్ లిటరసీ కార్యక్రమాలు నిర్వహిస్తూ, నగదు రహిత లావాదేవీలు పై ప్రజలకు అవగాహన కల్పించే విధంగా అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాలు, గృహ ఆధారిత రంగాల్లో నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు వారికి రుణ సౌకర్యం బ్యాంకర్లు సహకరించాలన్నారు. ఆర్థిక మంత్రిత్వ శాఖ మార్గదర్శకాలు ప్రకారం 5,000 మందికి పైగా జనాభా కలిగి, బ్యాంకింగ్ సౌకర్యం లేని దర్శి మండలంలోని పాతకామూరు, పుల్లలచెరువుమండలంలోని ముతుకుల, యెర్రగొండపాలెం మండలం లోని వెంకటాద్రిపాలెం గ్రామాలను గుర్తించిందని, ఈ గ్రామాల్లో వీలైనంత త్వరగా బ్యాంకు శాఖలు ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, ఎల్డిఎం ను ఆదేశించారు. అనంతరం 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన జిల్లా క్రెడిట్ ప్లాన్ పుస్తకాన్ని జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో లీడ్ జిల్లా మేనేజర్ రమేష్, డిఆర్డిఏ, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్లు నారాయణ, శ్రీహరి, వ్యవసాయ, పశుసంవర్ధక, మత్స్య శాఖ జాయింట్ డైరెక్టర్లు శ్రీనివాసులు, రవి కుమార్, శ్రీనివాసరావు, పరిశ్రమల శాఖ జీఎం శ్రీనివాసరావు, ఎస్సి కార్పోరేషన్ ఈడి అర్జున నాయక్, సిపిడిసిఎల్ ఎస్ ఈ వెంకటేశ్వరరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, అన్ని జిల్లా బ్యాంకు కోఆర్డినేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

# పత్రికా స్వేచ్ఛను కాపాడాలంటున్న జర్నలిస్టు సంఘం నాయకులు

(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, జూన్ 27)
ఈ నెల 24న ఓ దినపత్రికలో 'కాలనీ పేరే శాపమా' పేరుతో సమస్యల పై ఇచ్చిన కథనం తెలుగుదేశం కార్యకర్త ఐన దుర్గెంపూడి శశిభూషన్‌రెడ్డి కి ఆగ్రహం తెప్పించింది. అదే రోజు రాత్రి మద్యం మత్తులో ఫోన్ చేసి బెదిరించాడు. ఏమిటి నువ్వు రాసే వార్తలు, నువ్వు ఏమైనా తోపువా అంటూ బూతులతో చెలరేగాడు. ఈ విషయం పై సదరప పత్రికా విలేకరి విద్యాధరణి మురళి జర్నలిస్టు యూనియన్ నాయకులతో కలసి శుక్రవారం పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఫిర్యాది మురళి మాట్లాడుతూ పూటుగా మద్యం తాగిన శశిభూషణ్‌రెడ్డి అసభ్యకర పదజాలంతో బూతులు మాట్లాడుతూ రోజులు లెక్కపెట్టుకోవాలంటూ వార్నింగ్ ఇచ్చాడన్నారు. గతంలో ఒక విలేకరి పై కూడా దాడి చేసి గాయపరిచారన్నారు. పలు నేరాల్లో ఇతనిపై ఆరోపణలు ఉన్నాయని, నేర స్వభావం గల శశిధర్‌రెడ్డి వలన తనకు ప్రాణహాని వుందన్నారు. తనకు ఏమైనా జరిగితే అది సదురు వ్యక్తే బాధ్యత వహించాలన్నారు. పోలీసులు విచారించి శశిభూషణ్‌రెడ్డి పై చట్టపరమైన చర్యలు తీసుకొని పత్రికా స్వేచ్ఛను కాపాడాలని కోరారు. ఫిర్యాదు వెంట జర్నలిస్టు సంఘం నాయకులు శ్రీరామూర్తి, రమేష్, పాపారావు, ఖాన్, రాంబాబు, చెన్నకేశవరావు, రూబెన్, దానియేలు, చంద్రారెడ్డి, శ్రీనివాసరెడ్డి, పుల్లారెడ్డి, బాహాటం శేషు, గాజుల ముక్కంటి, తదితరులున్నారు.



# ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షుడిగా పొన్నర్సు మురళి కృష్ణ



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 27)
ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గం ఎస్టీ సెల్ అధ్యక్షుడిగా 21 డివిజన్‌కి చెందిన పొన్నర్సు మురళి కృష్ణ నియమితులయ్యారు. ఈ మేరకు ఆయన ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఎస్టీల అభ్యున్నతితో పాటు తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు.

# టీడీపీ నగర అధ్యక్షుడిగా బండారు మదన్

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 27)



టీడీపీ ఒంగోలు నియోజకవర్గ అనుబంధ సంఘాల కమిటీలను ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ నియమించారు. స్థానిక టీడీపీ జిల్లా కార్యాలయంలో ఎమ్మెల్యే దామ చర్ల నేతృత్వంలో నిర్వహించిన కమిటీ నియామకంలో పూర్తి స్థాయి పారదర్శకంగా, శ్రేణుల అభిప్రాయం చేపట్టారు. నగర కమిటీ అధ్యక్షుడి పదవి కోసం భారీగా పోటీ జరగ గా, పలువురు ఆశావాహులు ఆసక్తి చూపారు. అత్యధిక శాతం మంది బండారు మదన్ ను ఆమోదించారు. ఇక నగర ప్రధాన కార్యదర్శిగా బోడపాటి వెంకట్, గుర్రాల రాజ్ విమల్ మధ్య తీవ్ర పోటీ నెలకొంది. అయితే వెంకట్‌ను నగర ప్రధాన కార్యదర్శిగా నియమించారు. నగర మహిళ అధ్యక్షురాలిగా పెద్దిశెట్టి వరలక్ష్మిని, ప్రధాన కార్యదర్శిగా ముంతాజ్ బేగంను, అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షురాలిగా నిడమనూరి పావని, ప్రధానకార్యదర్శిగా సుజాత, అంగన్వాడీ సాధికారత ఒంగోలు అధ్యక్షురాలిగా దుర్గామల్లేశ్వరి, ప్రధానకార్యదర్శిగా లక్ష్మి, అంగన్ వాడీ నియోజకవర్గ అధ్యక్షురాలిగా రాజ్యలక్ష్మి, ప్రధానకార్యదర్శిగా శారదలను నియమించా రు. దాంతోపాటు పలు అనుబంధ సంఘాల కమిటీలను ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు అధికారకంగా ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు పార్టీ బలోపే తానికి కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు నూతన కమిటీలని అభినందించారు.





# దళితులకు చదువును దూరం చేసే నిర్ణయాన్ని విరమించుకోవాలి

(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, జూన్ 27)

రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థలో తీసుకు వచ్చిన నూతన విద్యా విధానంలో భాగంగా స్కూల్లో విలీనం కార్యక్రమాన్ని పునః సమీక్షించుకోవాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బడుగు వెంకటేశ్వర్లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. హనుమంతునిపాడు మండలం కూట గుండ్ల గ్రామంలోని దళితవాడ స్కూల్ దగ్గర భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ నాయకులు పాండు అధ్యక్షతన ధర్నా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నాయకులు మాట్లాడుతూ పేద విద్యార్థులకు చదువులను సులభతరంగా దగ్గరగా చేయాల్సిన ప్రభుత్వం పేదల నివసించే ప్రాంతాల్లో స్కూలు కుదించడం తరగతులకు వదించడం తగదన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న బడుగు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మండలంలో 15 స్కూల్లు విలీనం చేయగా ఇందులో 12 దళితవాడలకు చెందిన ఉన్నాయన్నారు. వ్యవసాయ కూలీలు రోజువారీ కష్టం చేసుకునే పేదలకు ఉపాధి లేక కుటుంబాలను వదిలి సుదూర ప్రాంతాలకు పని చేయగలిగే శక్తి ఉన్నటువంటి వ్యక్తులు వలసలు పోతే ఆ కుటుంబంలో ఉన్న మహిళలు వృద్ధులు నివాస ప్రాంతంలో అందుబాటులో ఉండే స్కూలుకు పిల్లలను చదివించుకుంటూ వాళ్ళ ఆలన పాలన చూస్తున్నారని తెలిపారు .




ఇప్పుడు ప్రభుత్వం తరగతుల విలీన కార్యక్రమాన్ని చేపట్టడం వలన మోడల్ స్కూల్ పేరుతోటి మూడో తరగతి నుండి 5వ తరగతి వరకు దళితపేటలను ఉన్న స్కూలు తొలగించి గ్రామంలో ఇతర ప్రాంతాల స్కూలుకు తరలించడం వలన చదువులకు విద్యార్థులు దూరమయ్యే పరిస్థితి ఏర్పడిందన్నారు ఈ విలీన ప్రక్రియ వలన సుమారు ఒకటిన్నర కిలోమీటర్ నుంచి రెండు కిలోమీటర్లు విద్యార్థులు నడిచి పోవలసి వస్తుందన్నారు. గ్రామాల్లో వీధి కుక్కలు కోతులు బెడద తీవ్రంగా ఉందని విశసర్పాలు సైతం నిరంతరం సంచరిస్తుంటాయని నిరంతరం ఆటోలు ద్విచక్ర వాహనాలు ప్రయాణాలు కొనసాగుతుంటాయని ఇదే క్రమంలో వాగులు వంకలు దాటి పోవాల్సిన పరిస్థితి వచ్చిందని కొన్ని ప్రాంతాల్లో స్మశానాలు సైతం గోరీల మధ్య పిల్లల ప్రయాణం కొనసాగించాల్సిన పరిస్థితి వస్తుందన్నారు. వర్షం వచ్చిన బిడ్డలు చదువుకు దూరం అవుతారని వాగులు వంకలు ప్రవహించే క్రమంలో నీటి ప్రవాహ ప్రమాదానికి లోనయ్యే అవకాశం ఉందని ఇలాంటి స్థితిలో విద్యార్థిని విద్యార్థులు కొందరు అంగవైకల్యం కలిగిన వారు కూడా ఉన్నారని వీరందరూ చదువులకు దూరం అయ్యే ప్రమాదం ఉందన్నారు. దళిత విద్యార్థులను డ్రాప్స్ అవుట్స్ గా మార్చి వ్యవసాయ కూలీలుగా బాల కార్మికులు గా మార్చాలని ప్రయత్నం చేయటం ఏమాత్రం తగదన్నారు. ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే వాస్తవ పరిస్థితులను అంచనా వేసి పున పరిశీలన చేయకపోతే ఆందోళన మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ వేసుపోగు మహేష్, వైస్ చైర్మన్ కొంచెం ప్రియాంక స్థానిక గ్రామ కమిటీ సభ్యులు వేసి పోగు అబ్రహం, ఏసేపు, ఎండ్లూరి దేవయ్య, వేసుకోకు సునీల్ కుమార్, ప్రభాకర్, చెంచయ్య, వినయ్ కుమార్, గ్రామంలో మహిళలు గ్రామ పెద్దలు యువతి, యువకులు, విద్యార్థినీ, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## గంజాయి అమ్మకాల పై ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ దాడులు

### 25 గ్రాముల గంజాయి సీజ్
### ఇద్దరిపై కేసు నమోదు
### గంజాయి అమ్మినా సేవించినా ఖబర్దార్
### ఎక్సైజ్ సీఐ కొండారెడ్డి



(షణ్ముఖ వెలుగు, బేస్తవారిపేట, జూన్ 27)

మండలంలోని అక్కపల్లి గ్రామంలో అక్రమంగా కలిగి ఉన్న 25 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకుని చిన్నపురెడ్డి గోవిందా రెడ్డి అనే వ్యక్తిని అదుపులోకి తీసుకోవడం జరిగింది. అతనికి గంజాయి అమ్మిన మామిళ్ల శ్రీనివాసులు అనే వ్యక్తి పై కూడా కేసు నమోదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ కొండారెడ్డి మాట్లాడుతూ ఎవరైనా గంజాయి అమ్మిన,అక్రమంగా కలిగి ఉన్న, రవాణా చేసిన ప్రోహిబిషన్, ఎక్సైజ్ వారికి వెంటనే సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయన్నారు.

## బడి బయటి పిల్లలను గుర్తించాలి





(షణ్ముఖ వెలుగు, కంభం, జూన్ 27)

మండలంలో 6 నుంచి 14 సంవత్సరాల వయసు గల బడి బయటి పిల్లలను, మధ్యలో బడి మానుకున్న వారిని గుర్తించి,బడిలో చేర్పించాలని ఎంపీడీవో వీరభద్రాచారి, ఎంఈవో శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం సీఆర్పీలు, వెల్ఫేర్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్స్,పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించి,మండలంలోని మొత్తం 847 డ్రాప్ఔట్ విద్యార్థుల కారణాలను సమగ్ర విచారణతో విశ్లేషించి,బడిబాట పట్టించాలని తెలిపారు. కార్యక్రమంలో మండల సమన్వయకర్త చిన్ని, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

## కోనేరు ఆధునికీకరణ పనులు ప్రారంభించిన ఎరిక్షన్ బాబు

### హర్షం వ్యక్తం చేసిన పట్టణ ప్రజలు





(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, జూన్ 27)

యర్రగొండపాలెం పట్టణంలో అధ్వానంగా ఉన్న పురాతన కోనేరు కు యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు గారు ఆధునికీకరణ పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. గత 30 సంవత్సరాలుగా ఈ కోనేరును ఎవరు పట్టించుకోలేదని, కూటమి ప్రభుత్వంలోనే ఈ కోనేరు యర్రగొండపాలెం ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని ఎరిక్షన్ బాబు గారు తెలిపారు. దీంతో పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేసి ధన్యవాదములు తెలిపారు. కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, ఆలయాల కమిటీ సభ్యులు, టీడీపీ కూటమి నాయకులు పాల్గొన్నారు...

## ఎమ్మెల్యే కందుల ఆదేశాలతో కల్వర్టు పనులు ప్రారంభం





(షణ్ముఖ వెలుగు, పొదిలి, జూన్ 27)

పొదిలి 3వ వార్డులోని తహశీల్దార్ ఆఫీస్‌కు పోవుదారి మెయిన్ రోడ్డు నందు డ్రైనేజీ వ్యవస్థకు ఇబ్బందిగా ఉన్న కల్వర్టును నగర పంచాయతీ కమిషనర్ కె ఎల్ నారాయణరెడ్డి దగ్గరుండి తొలగించారు. రెండు రోజుల క్రితం తొలగించి మరో 20 రోజులు ఈ వీధిలో తిరగకుండా ఇతర రహదారి ద్వారా పనులు చక్కబెట్టుకోవాలని ఓ ప్రకటనలో తెలిపారు. దీంతో ఆ ప్రాంతంలో మురుగునీరు దుర్వాసన పెరిగి ఆ వీధిలోని ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని ముస్లిం మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు షేక్ రసూల్ మహమ్మద్ ప్రజలు పడుతున్న ఇబ్బందులను ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి కమిషనర్ నారాయణరెడ్డికి తక్షణమే కల్వర్టు నిర్మాణ పనులు ప్రారంభించాలని ఆదేశించారు. ఆయన ఆదేశాల మేరకు కమిషనర్ నారాయణరెడ్డి స్పందించి శుక్రవారం మున్సిపల్ ఏఈ శంకర్ నాయక్ చేత కల్వర్ట్ పని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు షేక్ రసూల్ మహమ్మద్, మున్సిపల్ ఏఈ శంకర్ నాయక్, కాంట్రాక్టర్ కాటూరి హనుమంతారావు, తదితరులు పాల్గొన్నారు.

## యూనియన్ బ్యాంక్‌లో ఖాతాదారులకు సమస్యలు




(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, జూన్ 27)

మండలంలోని సీతారాంపురం యూనియన్ బ్యాంక్ నందు ఖాతాదారులకు పలు సమస్యలు ఎదురవుతున్నాయి. పాస్‌బుక్ స్టేట్మెంట్ ఇవ్వమంటే మిషన్ పనిచేయడం లేదని చెబుతున్నారు. దానివల్ల బ్యాంక్ అకౌంట్ నందు ఎంత నగదు ఉన్నది తెలుసుకోలేక పోతున్నారు. ఖాతాదారుల నుండి పలు రకాలుగా చార్జీలు వసూలు చేస్తున్నప్పటికీ మెరుగైన సేవలు అందించడం లేదు. బ్యాంకు ఖాతా నందు నగదు ఉన్నప్పటికీ 20వేలు రూపాయలు కంటే ఇవ్వటం లేదని ఖాతాదారులు వాపోతున్నారు. బ్యాంకు నందు ఖాతాదారులకు రాయడానికికి పెన్ను వంటి సౌకర్యం కల్పించలేదు. నిరక్షరాస్యులకు మరీ పలు సమస్యలు ఎదురవుతున్నాయి.పై అధికారులు స్పందించి మౌలిక వసతులు కల్పించాలని ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించాలని కోరుతున్నారు.

# నట్టల నివారణ మందులు పంపిణీ

(షణ్ముఖ వెలుగు, మద్రిపూడి, జూన్ 27)

మండలంలోని అన్ని గ్రామాలలో గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందులు అందించే కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు పశుసంవర్ధక శాఖ మద్రిపూడి మండల అధికారి డాక్టర్ మంచికల మణిశేఖర్ పేర్కొన్నారు. శుక్రవారం గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందులు అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ప్రభుత్వం వర్షాకాలంలో గొర్రెలు, మేకలకు వ్యాధులు ప్రబలకుండా నివారణ చర్యలు చేపట్టిందన్నారు. మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో 15 రోజులపాటు దీన్ని నిర్వహిస్తున్నామన్నారు. గొర్రెలు, మేకల నట్టల నివారణ మందును గుండ్లసముద్రం గ్రామంలో గొర్రెల పెంపకదారులకు నట్టాల నివారణ మందుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మద్రిపూడి మండల పశువైద్యాధికారి డాక్టర్ మంచికల మణిశేఖర్ పాల్గొన్నారు, సకాలంలో గొర్రెలకు ,మేకలకు నట్టాల మందు అందించడం వలన వాటి అభివృద్ధి సక్రమంగా జరుగుతుందని పాడి రైతులకు వివరించారు. మండలంలో అందరూ దీనిని సద్వినియోగ చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో పశువైద్యాధికారి సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.





## ఎమ్మెల్యే జనార్ధన్‌కు ధన్యవాదాలు
## ఒంగోలు నగర తెలుగు యువత అధ్యక్షుడు కుర్ర అయ్యప్ప

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 27)



ఒంగోలు నగర తెలుగు యువత అధ్యక్షునిగా తన మీద నమ్మకంతో పదవి ఇచ్చిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌కు కుర్ర అయ్యప్ప (గని) ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా అయ్యప్ప మాట్లాడుతూ తన పై పెట్టుకున్న నమ్మకాన్ని శక్తి వంచన లేకుండా పనిచేస్తూ పార్టీని క్షేత్ర స్థాయిలో యువతను చైతన్య పరిచే విధంగా రూపకల్పన చేసుకుంటూ మీ అడుగుజాడల్లో నడుస్తూ పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేస్తానని తెలిపారు.

## ప్రతిరోజు ఉదయం పంచాయతీ కార్యదర్శులు గ్రామాలు సందర్శించాలి

### పారిశుద్ధ్య పనులను, డ్రైనేజీ కాలువలను పరిశీలించిన ఎంపీడీవో



(షణ్ముఖ వెలుగు, నూజండ్ల, జూన్ 27)

మండలంలోని ఐనవోలు గ్రామంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి పావులూరు ఉమాదేవి పారిశుధ్య పనులను, డ్రైనేజీ కాలువలను పరిశీలించి క్లాప్ మిత్రులకు, గ్రామస్తులకు సూచనలు చేయడం జరిగింది. మండల పరిషత్ అభివృద్ధి అధికారి మాట్లాడుతూ కమిషనర్ గారి ఆదేశాల మేరకు అన్ని గ్రామ పంచాయతీలలో ప్రతిరోజు ఉదయం 6.30 గంటలకల్లా పంచాయతీ కార్యదర్శులు గ్రామాలలో సందర్శించి క్లాప్ మిత్రులు పనితీరు, డోర్ టు డోర్ గార్బేజి కలెక్షన్ పరిశీలించాలని సూచనలు చేశారు. గ్రామాలలోని ప్రధాన రహదారుల కూడలిలో చెత్త, చెత్త దెబ్బలు ఉండకూడదని సూచనలు చేశారు. డ్రైనేజీ కాలవల ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలని పంచాయతీ కార్యదర్శులకు తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డి షేక్ రబ్బాని, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## మాచర్ల మండల ఎంపీపీగా మనీషా సర్వసభ్య సమావేశంలో బాధ్యతలు స్వీకరణ





(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, జూన్ 27)

మాచర్ల రూరల్ మండల ఎంపీపీగా పరిమళ మనీషా శుక్రవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశంలో జమ్మలమడక ఎంపీటీసీ, వైస్ ఎంపీపీగా ఉన్న మనీషాను ఇంచార్జ ఎంపీపీగా నియమిస్తూ జిల్లా పరిషత్ సీఈవో ఇచ్చిన ప్రొసిడింగ్స్ కాపీని ఎంపీడీవో ఫణీంద్ర ఆమెకు అందజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో మండల పరిధిలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ గణంకాలను అధికారులకు, ప్రజాప్రతినిధులకు విన్నవించారు. అనంతరం పదవీ బాధ్యతలు స్వీకరించిన మనిషాను పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు.

# అగ్ని ప్రమాద బాధిత కుటుంబాన్ని ఆదుకుంటాం

## అగ్ని ప్రమాదాల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి
## ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు







(షణ్ముఖ వెలుగు, వినుకొండ, జూన్ 27)

అగ్ని ప్రమాదంలో నష్టపోయిన బాదిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకుంటుందని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు అన్నారు. వినుకొండ పట్టణంలోని మార్కాపురం రోడ్డులో గల రంగస్వామి ప్లాస్టిక్ వర్క్ వెంకటేశ్వర ట్రేడర్స్ (ప్లాస్టిక్ వ్యర్ధాల గోదాము)లో శుక్రవారం తెల్లవారుజామున అగ్నిప్రమాదం జరిగింది. సమాచారం తెలుసుకున్న చీఫ్ విప్ జీవి ఆంజనేయులు అధికారులతో కలిసి సంఘటన ప్రాంతాన్ని సందర్శించారు. అగ్ని ప్రమాద బాధిత కుటుంబ సభ్యులు తమని ఆదుకోవాలంటూ విలపిస్తూ చీఫ్ విప్ జీవి వద్ద మొరపెట్టుకున్నారు. ప్లాస్టిక్ చెత్త సేకరించే కంపెనీలో అగ్నిప్రమాదం జరగటం బాధాకరమని, ఇండస్ట్రీ యజమాని నెమలయ్య కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. షార్ట్ సర్క్యూట్ వలన ప్లాస్టిక్ వర్క్ స్టేటస్ లో శుక్రవారం తెల్లవారుజామున అగ్ని ప్రమాదం జరిగి ప్లాస్టిక్ భారీగా ఖాళీ బూడిద తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు. అగ్ని ప్రమాదం సంఘటన వివరాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి యజమానికి అండగా నిలిచి ఆదుకోవడం జరుగుతుందన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ప్లాస్టిక్ వ్యర్ధాల గోదాములు, కొన్ని పరిశ్రమలకు సంబంధించిన స్టాక్ పాయింట్ల వద్ద అగ్ని ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్లాస్టిక్ వ్యర్ధాల కంపెనీలో అగ్నిప్రమాదం సమాచారం తెలుసుకున్న అగ్నిమాపక దళం హుటాహుటిన సంఘటన ప్రాంతానికి చేరుకొని నరసరావుపేట, కురిచేడు నుంచి అగ్నిమాపదలాలని పిలిపించి మంటలను అదుపు చేసిన ఫైర్ అధికారులను సిబ్బందిని ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు అభినందించారు. సమాచారం తెలుసుకున్న వెంటనే మున్సిపల్ కమిషనర్ సిబ్బందితో అక్కడ చేరుకొని నీటి ట్యాంకర్లను తెప్పించి మంటలను అదుపు చేసే ప్రయత్నం చేసిన కమిషనర్ సుభాష్ చంద్రబోస్ ను ఆయన అభినందించారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో దర్శి నియోజకవర్గ టిడిపి నాయకులు కడియాల లలిత్ సాగర్, జనసేన నాయకులు నాగ శ్రీను రాయల్, నిశంకర్రావు శ్రీనివాసరావు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మర్రిపూడిలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించిన డాక్టర్ వీరబాబు






(షణ్ముఖ వెలుగు, మర్రిపూడి, జూన్ 27)

స్థానిక ఆరోగ్య కేంద్రం మరిపూడి గ్రామంలో డాక్టర్ సిహెచ్ వీరబాబు ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం గ్రామ సచివాలయం ఎదురుగా నిర్వహించారు. ఈ శిబిరంలో 65 మందికి బిపి, షుగర్ పరీక్షలు చేసి అవసరమైన వారికి మందులు అందించారు. అదేవిధంగా మలేరియా మాసోత్సవాలా సందర్భంగా ర్యాలీ నిర్వహించరు. మలేరియా రాకుండా దోమల నివారణ గురించి, పరిసరాలు సుబ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ నాగేశ్వరావు, మలేరియా యూనిట్ ఆఫీసర్ కృష్ణ , సూపర్వైజర్ రమాదేవి, ఆరోగ్య కార్యకర్తలు, ఆశ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి నారా లోకేష్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జూన్ 27)



మంత్రి నారా లోకేష్‌ని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు శుక్రవారం తాడేపల్లిలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఈ ఏడాదిలో నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి అందించిన సహకారానికి ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో కందుకూరు నియోజకవర్గంలో జరిగే అభివృద్ధికి సంపూర్ణ సహాయ , సహకారాలు అందించాలని కోరారు. కందుకూరు నియోజకవర్గానికి సంబంధించి పలు అభివృద్ధి పనులపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ సానుకూలంగా స్పందించి కందుకూరు నియోజకవర్గ అభివృద్ధికి తన సంపూర్ణ సహకారం అందిస్తానని హామీ ఇచ్చారని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు.

## జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియాను కలిసిన కెమెరామెన్ అసోసియేషన్



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 27)

జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా బాధ్యతలు చేపట్టి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మీడియా కెమెరామెన్ అసోసియేషన్ సభ్యులు జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియాను మర్యాదపూర్వకంగా కలిసి బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కెమెరామెన్ అసోసియేషన్ అధ్యక్షుడు వేల్పుల నాగేశ్వరరావు మీడియా ప్రతినిధులను జిల్లా కలెక్టర్‌కి పరిచయం చేయడం జరిగింది. అనంతరం కలెక్టర్‌కు మీడియా ప్రతినిధులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంసీఏ గౌరవ అధ్యక్షుడు ఇష్తాకర్ భాష, ఎంసీఏ సెక్రటరీ రాజశేఖర్, ప్రతాప్ రెడ్డి, ఏపీఈజేయు రాష్ట్ర అధ్యక్షుడు మేకపాటి మాల్యాద్రి, ఏపీఈజేయు జిల్లా అధ్యక్షుడు ఉబ్బా అశోక్, సభ్యులు ఈటీవీ బాబు, రామరాజు శివ, మారుతీ, మనోజ్, వెస్పా, శ్రీపతి శేఖర్, డి.న్యూస్ రిపోర్టర్ సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.

## స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ భవనాల నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించిన బాపట్ల పార్లమెంట్ సభ్యులు, లోక్‌సభ ప్యానల్ స్పీకర్ తెన్నేటి కృష్ణ ప్రసాద్

(షణ్ముఖ వెలుగు, బాపట్ల, జూన్ 27)

బాపట్ల జిల్లా కలెక్టర్ కార్యాలయం ప్రాంగణంలో స్కిల్ డెవలప్మెంట్ అడ్మినిస్ట్రేటివ్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని అందుకు అనువైన స్థలం కావాలని బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్ కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం స్థల అన్వేషణ చేశారు. ఈ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లో ముందుగా కౌన్సిలింగ్ సెంటర్, తరువాత ట్రైనింగ్ సెంటర్, ఎం ఎస్ ఎం ఈ బ్యాంకు రుణాలను అందజేయడానికి ఒక కమిటీ ఉండు లాగున భవన సముదాయాలను నిర్మించాలని ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్ ఆలోచనగా ఉన్నట్లు చెప్పారు.



On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com